DATE: 17-02-2022

prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 2 పేజీలు - 10

సంచిక(Issue) : 235 వెల: రూ 5/-

prajamantalu.com

గురువారం 17 ఫిబ్రవరి, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



రెండేండ్లలో సంగమేశ్వరపూర్తి
మరో కోనసీమగా మారనున్న ఆందోళ్

2లో



అంబారాన్నంటిన కేసీఆర్ బర్త్‌డే వేడుకలు
రెండోరోజూ పలుచోట్ల రక్తదాన శిబిరాలు

2లో

విభజన సమస్యలపై

## నేడు త్రిసభ్య కమిటీ భేటీ

హాజరు కానున్న ఉభయ తెలుగు రాష్ట్రాల అధికారులు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి16:** రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారానికి ఏర్పాటయిన కమిటీ 17న గురువారం ఉదయం 11 గంటలకు వర్చువల్ విధానంలో సమావేశం కానుంది. సమావేశానికి కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రెటరీ నేతృత్వం వహించనున్నారు. తెలంగాణ నుంచి స్పెషల్ సీఎస్ కె.రామకృష్ణారావు పాల్గొననున్నారు. ఏపీ నుంచి ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రావత్

- మిగతా 2లో

చిన్నారులకు హెల్మెట్‌ను

## తప్పనిసరి

ద్విచక్ర వాహనంపై చిన్నారులకు కొత్త నిబంధన

ఆదేశాలు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి16:** ఇప్పటి వరకు ద్విచక్రవాహనాలపై ప్రయాణించే పెద్దలకు మాత్రమే హెల్మెట్ ధరించాలనే నియమం ఉండేది. కానీ కేంద్ర ప్రభుత్వం తాజాగా మరిన్ని నిబంధనలను ప్రకటించింది. ద్విచక్ర వాహనాలపై

- మిగతా 2లో



వైభవంగా ప్రారంభమైన

## జనజాతర

మేడారానికి పోటెత్తిన జనం

- వనదేవతలను చెంతకు పెద్దసంఖ్యలో భక్తుల రాక
- మేడారం చేరుకున్న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు
- భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రి సత్యవతి

**మేడారం,ఫిబ్రవరి16:** అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర వైభవంగా ప్రారంభమైంది. తెలంగాణ కుంభమేళా మేడారం జాతర జనజాతరను తలపిస్తోంది. సమ్మక్క- సారలమ్మ ఆశీర్వాదాల కోసం మేడారానికి భక్తులు క్యూ కడుతున్నారు. జాతర

- మిగతా 5లో

సంగీత ప్రపంచంలో

## మరో విషాదం

- సినీసంగీత దర్శకుడు బప్పీలహరి మృతి
- సంతాపం తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని
- అనుబంధాన్ని పంచుకున్న ప్రముఖులు



**ముంబై,ఫిబ్రవరి16:** భారతీయ సంగీత చరిత్రలో మరో ధృవతారనేలరాలింది. ఇటీవలే లతా మంగే ష్కర్ మరణంతో శోకసంద్రంలోఉన్న సినీ సంగీత ప్రపంచానికి..డిస్కో రాజా బప్పి లహిరి ముంబైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందారు. పలు ఆరోగ్య సమస్యలతో బుధవారం తెల్లవారుజామున కన్నుమూశారు. భారతదేశంలో డిస్కో సంగీతాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చిన ఘనత బప్పిలహిరిదే. 69 ఏళ్ళ ఈ సంగీత దిగ్గజం మృతికి భారతీయ చలనచిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులతో పాటు ఆయన అభిమానులు కూడా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. బప్పిలహిరి అంత్యక్రియలు ఆయన కుమారుడు విదేశాల నుంచి వచ్చాక జరుగుతాయి. లాస్ ఏంజెల్స్ నుండి ఆయన కుమారుడు బప్పా లాహిరి వచ్చాక రేపు ముంబైలో ఆయన అంతిమ కార్యక్రమాలు జరగ నున్నాయి. 1952న నవంబర్ 27 పశ్చిమ బెంగాల్‌లో జన్మించిన బప్పిలహిరి దాదాపు 500కు పైగా సినిమాల్లో 5000 పాటలకు సంగీతం అందించారు. ఆయన మృతి సంగీత ప్రియులను శోకంలో ముంచేసింది.సంగీత దర్శకుడు, గాయకుడు బప్పిలహిరి మృతిపట్ల ప్రధాని మోడీ, రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.

- మిగతా 2లో

అసో సీఎంపై

## కేసు పెట్టాల్సిందే

- కాంగ్రెస్ ఆందోళనలను అడ్డుకున్న పోలీసులు
- జిల్లాల్లో నేతల ఎక్కడికక్కడే అరెస్ట్
- రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి, జీవన్‌రెడ్డిల గృహనిర్బంధం
- మరోమారు కేసు నమోదదు చేసిన రేవంత్



**హైదరాబాద్,ఫిబ్రవరి16:** అస్సోం సీఎం బిశ్వశర్మపై క్రిమినల్ కేసు నమోదు చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ ధర్నాకు పిలుపునిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ కమిషనరేట్లు, ఎస్పీ కార్యాలయాల ముందు నిరసన చేపట్టేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి ఇంటి దగ్గర పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయను బయటకు రాకుండా అడ్డుకున్నారు. కొద్దిసేపు వారితో వాగ్వాదానికి దిగారు. అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం వద్ద రేవంత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టనున్నారు. నిజాం కాలేజ్ నుంచి కమిషనర్ కార్యాలయం వరకు

- మిగతా 2లో

మీది న్యాయమైన

## పోరాటం


- తెలంగాణ సీఎంకు ఉద్ధవ్ ఠాక్రే ఫోన్
- మీరు గొప్పగా పోరాడుతున్నారని హితవు
- సీఎం కేసీఆర్‌కు ఉద్ధవ్ సంపూర్ణ మద్దతు
- 20న సీఎం కేసీఆర్ ముంబై పర్యటన
- ఉద్ధవ్ ఠాకరే ఆహ్వానంతో వెళ్లనున్న కేసీఆర్



**హైదరాబాద్, ఫిబ్రవరి16:** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మహారాష్ట్ర పర్యటన ఖరారు అయింది. ఈ నెల 20వ తేదీన మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ థాక్రేతో సీఎం కేసీఆర్ భేటీ కానున్నారు. మహారాష్ట్ర సీఎం ఆహ్వానం మేరకు 20న కేసీఆర్ ముంబయికి వెళ్లనున్నారు. బుధవారం ఉదయం సీఎం కేసీఆర్‌కు ఉద్ధవ్ థాక్రే ఫోన్ చేసి.. బీజేపీకి వ్యతిరేకంగా కేసీఆర్ చేస్తున్న పోరాటానికి ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా థాక్రే మాట్లాడుతూ.. 'కేసీఆర్ జీ మీరు చాలా గొప్పగా పోరాడుతున్నారు. మీది న్యాయమైన పోరాటం. ఈ దేశాన్ని విభజన శక్తుల నుండి కాపాడు కోవడానికి సరైన సమయంలో మీరు గళం విప్పారు. రాష్ట్రాల హక్కుల కోసం, దేశ సమగ్రతను కాపాడేందుకు మీరు పోరాటం కొనసాగించండి. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగండి. మా మద్దతు మీకు సంపూర్ణంగా వుంటుంది. ఈ దిశగా దేశ ప్రజలందరినీ కూడగట్టేందుకు మా వంతు సహకారాన్ని అందిస్తాం' అని పేర్కొన్నారు.

- మిగతా 2లో

## ప్రజానాడి







## బీజేపీలో విలీనం అయిన యువతెలంగాణ

- పార్టీలో చేరిపోయిన జిట్టా, రాణీరుద్రమ
- కేసీఆర్ తీరుపై మరోమారు మండిపడ్డ బండి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి15:** బీజేపీలో యువ తెలంగాణ పార్టీ విలీనం అయ్యింది. బుధవారం ఉదయం యువ తెలంగాణ పార్టీని అధ్యక్షుడు జిట్టా బాలక్రిష్ణా రెడ్డి,రాణి రుద్రమ రెడ్డి... బీజేపీలో విలీనం చేశారు. ఢిల్లీ కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

- మిగతా 2లో

మోడీ మళ్లీ తెలంగాణను

## ఆంధ్రాలో కలుపుతారేమో



- దేశంలోని అన్ని సంస్థలను అమ్మే పనిలో ప్రధాని
- కేంద్రం సహకరించక పోయినా తెలంగాణలో ఆగని అభివృద్ధి
- సిద్దాపూర్ రిజర్వాయర్‌కు శంకుస్థాపన చేసిన కేటీఆర్
- కేంద్రం తీరుపై మండిపడ్డ మంత్రి

**నిజామాబాద్,ఫిబ్రవరి16:** దేశంలోని ప్రభుత్వ సంస్థలను అమ్మకానికి పెట్టిన మోడీ గొప్ప ప్రధాని ఎలా అవుతాడో బిజెపి నేతలు చెప్పాలని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ నిప్పులు చెరిగారు.

- మిగతా 5లో

### విభజన సమస్యలపై
# నేడు త్రిసభ్య కమిటీ భేటీ

మొదటిపేజీ తరువాయి..

హాజరుకానున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య విభజన సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు పడుతున్నాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేసిన త్రిసభ్య కమిటీ రేపు తొలి సమావేశం కానున్నది. ఈ సమావేశం ఉదయం 11 గంటలకు వర్చువల్‌గా జరుగనున్నది. సమావేశానికి కేంద్ర హోం శాఖ కార్యదర్శి అధ్యక్షత వహించనున్నారు. కాగా, సభ్యులుగా ఉన్న రెండు తెలుగు రాష్ట్రాల సీఎస్‌లు కూడా ఈ సమావేశంలో పాల్గొంటారు. కమిటీ సమావేశంలో ఏపీఎస్ఎఫ్‌సీ విభజన, రెండు రాష్ట్రాల మధ్య విద్యుత్ సమస్యలు, పన్నుల వ్యవహారం, వనరుల వ్యత్యాసాలు, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి గ్రాంట్‌పై చర్చించాలని తొలుత ఎజెండా సిద్ధం చేశారు. ఎజెండాలో తొలుత మొత్తం 9 అంశాలను చేర్చిన కేంద్ర హోం శాఖ.. తర్వాత ఏపీకి ప్రత్యేక హోదా అంశాన్ని ఎజెండా నుంచి తొలగించారు. దీంతోపాటు మరో మూడు అంశాలను కూడా తొలగించారు. వీటిపై కూడా దుమారం రేగుతున్నది. ఇప్పటివరకు కేంద్రం దృష్టికి తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన పలు సమస్యల్లో ఒక్కటైనా ఎజెండాలో పెట్టలేదు. దీన్ని బట్టి చూస్తే తెలంగాణపై మరోసారి తమ అక్కసు వెళ్లగక్కేందుకు కేంద్రం కుట్రపన్నుతున్నట్లుగా అర్థమవుతున్నది. రెండు రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారానికి ఈ కమిటీ భేటీ మార్గం చూపుతుందని కేంద్ర హోంశాఖ ఆశాభావం వ్యక్తం చేసింది. విభజన జరిగి ఎనిమిదేండ్లు కావస్తున్నా సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నచందంగా ఉన్నాయి. కాగా, త్రిసభ్య కమిటీ భేటీకి ముందే ఏపీకి ప్రత్యేక హోదా అంశం తొలగింపుపై ఏపీలో అగ్గిరాజుకున్నది.

### చిన్నారులకు హెల్మెట్‌ను
# తప్పనిసరి

మొదటిపేజీ తరువాయి..

ప్రయాణించే చిన్నారులకు సైతం హెల్మెట్‌ను తప్పనిసరి అని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు చిన్నారులకు కూడా వారి సైజు ప్రకారం హెల్మెట్‌లను తయారు చేయాలని హెల్మెట్ తయారీదారులను ఈ మేరకు ప్రభుత్వం కోరింది. కేంద్ర ప్రభుత్వం



ప్రవేశపెట్టిన కొత్త నిబంధనల ప్రకారం.. ఎవరైనా వీటిని ఉల్లంఘిస్తే రూ.వెయ్యి జరిమానాతో పాటు మూడు నెలల జైలుశిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయబడతాయని హెచ్చరికలు జారీ చేసింది. సెంట్రల్ మోటార్ వెహికల్స్ నిబంధనలు- 1989కి సవరణ ద్వారా కొత్త నిబంధనలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ నిబంధనలు నాలుగేళ్ల పిల్లల నుంచి వర్తించనున్నాయి. కొత్త నిబంధనల్లో భాగంగా పిల్లలతో సహా ప్రయాణిస్తున్న ఏదైనా ద్విచక్ర వాహనం గంటకు గరిష్టంగా 40 కి.మీ కంటే ఎక్కువ వేగంతో ప్రయాణించకూడదు.

## అంబారాన్నంటిన కేసీఆర్ బర్త్‌డే వేడుకలు

హైదరాబాద్,ఫిబ్రవరి15: తెలంగాణ వ్యాప్తంగా సీఎం కేసీఆర్ బర్త్‌డే వేడుకలు అంబరాన్నం టాయి. సీఎం కేసీఆర్ జన్మదినది వేడుకలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించాలని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.



అందులో భాగంగా రాష్ట్రం అంతటా బర్త్‌డే వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండో రోజు రాష్ట్ర మంతటా రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొని కేకులు కట్ చేశారు. రోగులకు పండ్లు పంపిణీ చేసి అన్నదాన, రక్తదాన కార్యక్రమాలు చేపట్టారు. సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఏరియా దవాఖానలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. సందర్భంగా మంత్రి హరీశ్ రావు, స్థానిక ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి రక్తదానం చేశారు. అనంతరం ఆశ వర్కర్లకు మంత్రి చేతుల మీదుగా స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. రెండోరోజు బుధవారం రాష్ట్ర మంతటా రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొని కేకులు కట్ చేశారు. రోగులకు పండ్లు పంపిణీ చేసి అన్నదాన, రక్తదాన కార్యక్రమాలు చేపట్టారు.కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్, జిల్లా వైద్య అధికారి గాయత్రీదేవి పాల్గొన్నారు.

### సంగీత ప్రపంచంలో
# మరో విషాదం

మొదటిపేజీ తరువాయి..

గాయకుడు, స్వరకర్త బప్పి లహిరి మృతి పట్ల ప్రధాని మోడీ సంతాపం తెలిపారు. 'బప్పి లహిరి జీ సంగీతం అందరినీ ఆకట్టుకోవడంతో పాటు.. విభిన్నమైన భావోద్వేగాలను అందంగా వ్యక్తీకరించింది. తరతరాల ప్రజలు ఆయన సంగీతంతో సంబంధం కలిగి ఉంటారు. ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు' అని ప్రధాని ట్వీట్ చేశారు. బప్పిలహిరి సాటిలేని గాయకుడు, స్వరకర్త అని రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ అన్నారు.



బప్పీ మరణం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 'బప్పీ పాటలు భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా ప్రజాదరణ పొందాయి. ఆయన పాటలలో యువతకు నచ్చేవాటితో పాటు మనోహరమైన మెలోడీలు కూడా ఉన్నాయి. ఆయన చిరస్మరణీయమైన పాటలు చాలా కాలం పాటు శ్రోతలను ఆహ్లాదపరుస్తూనే ఉంటాయి. ఆయన కుటుంబసభ్యులకు, అభిమానులకు నా సానుభూతి' అని కోవింద్ ట్వీట్ చేశారు.
లెజెండరీ సింగర్, కంపోజర్ బప్పి లహిరి జీ మరణ వార్త తెలిసి చాలా బాధపడ్డాను. ఆయన మరణం భారతీయ సంగీత ప్రపంచంలో పెద్ద శూన్యాన్ని మిగిల్చింది. బప్పి దా తన గానంతో సజీవంగా గుర్తుండిపోతాడు. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి అంటూ అమిత్ షాల సంతాపం తెలిపరు. లెజెండరీ సింగర్ మరియు మ్యూజిక్ కంపోజర్ బప్పి లహిరి అకాల మరణం గురించి తెలిసి షాక్ అయ్యాని బెంగాల్ సిఎం మమతా బెనర్జీ అన్నారు. ఆయన మా బెంగాల్‌కు చెందిన వారు. బప్పీ తన ప్రతిభ కష్టపడేతత్వం ద్వారా భారత కీర్తిని మరింత పెంచారు. తన సంగీతంతో మమ్మల్ని గర్వించేలా చేశాడు. మేం ఆయనకు మా అత్యున్నత రాష్ట్ర పౌర పురస్కారం 'బంగాబిభూషణ్' ప్రదానం చేశాం. ఆ మేధావిని మేం ఎల్లప్పుడూ స్మరించుకుంటూనే ఉంటాము. బప్పి మృతికి నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను.బప్పి లహిరి మృతిపట్ల మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ విచారం వ్యక్తం చేశారు. 'పురాణ సంగీత విధ్వాంసుడు బప్పిలహిరి జీ మరణం విచారకరమైన వార్త. అన్ని వయసుల వారిని మంత్రముగ్ధలను చేసే ఆయన సంగీతాన్ని అందరూ గుర్తుంచుకుంటారు. ఆయన కుటుంబానికి నా సానుభూతి' అని యువీ ట్వీట్ చేశారు.లెజెండరీ సంగీత దర్శకుడు, గాయకుడు బప్పిలహిరి మరణంపట్ల
తాను తీవ్ర వేదన చెందానని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా ఆయనతో తనకున్న గొప్ప అనుబంధం గురించి గుర్తుచేసుకున్నారు. అతను నా కోసం అనేక చార్ట్‌బస్టర్‌లను అందించాడు. దాంతో నా చిత్రాలు ఎంతో ప్రజాదరణ పొందాయి. ఆయన తన ప్రత్యేకమైన శైలి, సంగీతంలో ఆయనకున్న ఉత్సాహంతో ఎల్లప్పుడూ గుర్తుండిపోతారు. బప్పీ కుటుంబసభ్యులు, సన్నిహితులందరికీ నా హృదయ పూర్వక సానుభూతి తెలియజేస్తున్నానని చిరంజీవి ట్వీట్ చేశారు. 'సంగీత దర్శకుడు, గాయకుడు బప్పిలహిరి మరణవార్త నన్నెంతగానో కలచివేసిందని నటుడు బాలకృష్ణ అన్నారు. తఈనేను నటించిన రౌడీ ఇన్ స్పెక్టర్, నిప్పురవ్వ వంటి చిత్రాలకు బప్పి లహిరి సంగీతం అందించారు. ఈ రోజు ఆయన మన మధ్య లేకపోవడం ఎంతో దురదృష్టకరం. ఆయన పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని కోరుకుంటూ కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని బాలకృష్ణ అన్నారు.

### అసో సీఎంపై
# కేసు పెట్టాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో నిరసన కార్యక్రమంలో పాల్గొనకుండా రేవంత్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేశారు.
రేవంత్ ఇంటి దగ్గరికి వచ్చిన కార్యకర్తలను పోలీసులు



అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై అస్సాం సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీనేతలు మండిపడుతూనే వున్నారు. జూబ్లిహిల్స్ పోలీస్ స్టేషన్లో రేవంత్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు చేశారు. కానీ మిగిలిన ప్రాంతాల్లో కాంగ్రెస్ నేతల ఫిర్యాదులను పోలీసులు పట్టించుకోకపోవడంతో ధర్నా, ఆందోళనలకు దిగింది. ఇవాళ పోలీస్ కమిషనరేట్ల ముందు, ఎస్పీ కార్యాలయాల ముందు కాంగ్రెస్ ధర్నాలు చేయనుంది. అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ పైన క్రిమినల్ కేసులు నమోదు చేయనందుకు నిరసనగా పోలీస్ కమిషనరేట్స్ ముందు ఎస్పీ కార్యాలయాల ముందు కాంగ్రెస్ ధర్నాలు చేస్తుందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. హైదరాబాద్ కమిషనరేట్ వద్ద తాను, రాచకొండ కమిషనరేట్ వద్ద ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొంటారని రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా 709 పోలీస్ స్టేషన్లలో ఆధారాలతో సహా ఫిర్యాదులు చేశారు. అయినప్పటికీ జూబ్లిహిల్స్‌లో తప్ప మిగలిన ఏ పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేయలేదు. అందుకు నిరసనగా డీసీసీల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కార్యాలయాల ముందు.. నగరాలలో పోలీస్ కమిషనరేట్ల ముందు భారీ ధర్నాలు చేసి నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క నాయకులు ఈ ధర్నాలో పాల్గొని అస్సాం సీఎం పైన కేసు నమోదు అయ్యే వరకు పోరాటం చెయ్యాలన్నారు.కాంగ్రెస్ పిలుపుతో సీపీ ఆఫీస్, నిజాం కాలేజి, బషీర్ బాగ్ చౌరస్తాలలో భారీగా బలగాలు మోహరించారు. అసోం సీఎంపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మరోసారి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతకుముందు పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌పై రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఫ్ఐఆర్‌లో సెక్షన్లు నమోదు చేయకపోవడంతో మరోసారి ఫిర్యాదు చేశారు. పోలీసులు పెట్టిన ఐపీసీ 504, 505(2) సెక్షన్లపై టీపీసీసీ చీఫ్ అభ్యంతరం తెలిపారు. 153ఎ,505(2),294,509 సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని కోరారు. కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని రేవంత్‌కు పోలీసులు తెలిపారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... అరెస్ట్ చేసిన కాంగ్రెస్ కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తన ఫిర్యాదుపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని.. కానీ అందులో సెక్షన్లు సరైనవి కాదన్నారు. నేర తీవ్రతను తగ్గించినందుకు నిరసన తెలియజేశామని తెలిపారు. రాహుల్‌పై వ్యాఖ్యలను అసోం సీఎం సమర్థించుకుంటున్నారన్నారు. సభ్యసమాజంలో మనుషులు మాట్లాడే భాష మాట్లాడలేదని మండిపడ్డారు. గాంధీ కుటుంబాన్ని, మహిళలను కించపరిచేలా మాట్లాడారన్నారు. అసోం సీఎం వెంటనే మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని, మోదీ సర్కార్ వెంటనే అసోం సీఎంను బర్తరఫ్ చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ పిలుపు మేరకు అస్సాం సీఎం పై కేసు నమోదు చేయాలని ఎస్పీ కార్యాలయాల ముట్టడి సందర్భంగా జగిత్యాల జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలను ముందస్తు అరెస్ట్ చేసి ఆయా పోలీస్ స్టేషన్ లకు తరలించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేశారు పోలీసులు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాజ్యాంగం మార్పు కావాలంటూ కోరుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాజ్యాంగం మార్పు ఏవిధంగా ఉంటాతో ఈ అక్రమ అరెస్టులు దీనికి నిదర్శనం. ప్రజాస్వామ్యంలో ప్రతి భారత పౌరుడికి తన అభిప్రాయం వ్యక్తం చేసే హక్కు ఉందన్నారు జీవన్ రెడ్డి. అభిప్రాయం చట్టబద్ధతకు లోబడి ఉండాలి. అస్సాం ముఖ్యమంత్రి బిశ్వశర్మ దేశంలో ముఖ్యమంత్రి హోదాలో ఉండి బాధ్యతారహితంగా దేశంలో అశాంతి నెలకొల్పే విధంగా మాట్లాడారు.

## బీజేపీలో విలీనం అయిన యువతెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

వినోద్ తవ్డే, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సమక్షంలో యువ తెలంగాణ పార్టీ విలీనం జరిగింది. ఈ సందర్భంగా జిట్టా బాలకృష్ణారెడ్డి, రాణి రుద్రమ సహా




పలువురు నేతలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ విరుచుకుపడ్డారు. డిప్రెషన్‌తోనే కేసీఆర్ ప్రెస్‌మీట్లు, అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలో నిజాం నిరంకుశ పాలన జరుగు తోందని విమర్శించారు. కేసీఆర్ సీఎం అయ్యాక 145 రోజులు ఫామ్‌హౌస్‌లో పండుకున్నారని అన్నారు. 1200 మంది ఆత్మబలిదానాలతోనే తెలంగాణ వచ్చిందని తెలిపారు. అధికారం మాత్రం ఒకే కుటుంబం చేతుల్లో చిక్కుకుందని విమర్శించారు. ఆత్మబలిదానం చేసుకున్నవారి కుటుంబాలు ఈ విషయాన్ని ఆలోచించాలన్నారు. వ్యవసాయ బోర్లకు మీటర్లు పెడతామని కేంద్రం చెప్పలేదన్నారు. మీటర్లు పెట్టాలని కేంద్రం ఇప్పటి వరకు ఆదేశించలేదని... కావాలనే బీజేపీ ప్రభుత్వంపై కేసీఆర్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఉచిత విద్యుత్ సరఫరాకు బీజేపీ వ్యతిరేకం కాదన్నారు. డిస్కంలకు చెల్లించాల్సినవాటికీ ఇప్పటికీ చెల్లించలేదని తెలిపారు. కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అమలవుతోందన్నారు. టెన్ జన్‌పథ్ స్క్రిప్ట్‌నే కేసీఆర్ చదువుతున్నారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చాలన్న వ్యాఖ్యల నుంచి దృష్టి మరల్చాలని కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నారని... అందుకే సర్జికల్ స్ట్రయిక్‌పై నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిట్టా బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ .. టీఆర్ఎస్‌ను గద్దె దించడానికే బీజేపీలో యువ తెలంగాణ పార్టీని విలీనం చేశామన్నారు. తెలంగాణలో కేసీఆర్ పాలన ఏవిధంగా ఉందో.. దేశంలో మోడీ పాలన ఎలా ఉందో అందరికీ తెలుసన్నారు. గత 15 రోజులుగా కేసీఆర్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా యువ తెలంగాణ పార్టీని బీజేపీలో విలీనం చేశామన్నారు. కేసీఆర్ ను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. యువత బీజేపీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో పరువు హత్య
### సొంతకూతురుని చంపించిన తల్లి

సంగారెడ్డి,ఫిబ్రవరి16: సంగారెడ్డి జిల్లాలో పరువు హత్య కలకలం రేపింది. జహీరాబాద్ మండలం హుగ్గెల్లిలో ఈ నెల 14న దళిత ఇంటర్ విద్యార్థిని (17)ని దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ హత్య గుర్తుతెలియని వ్యక్తులు చేశారని చెప్పి తొలుత బాలిక తల్లి బుజ్జమ్మ పోలీసులను తప్పుదోవ పట్టించింది. పోలీసుల విచారణలో షాకింగ్ విషయాలు వెలుగు చూశాయి. దర్యాప్తులో బాలికది పరువు హత్యగా తేలింది. వేరే కులం యువకుడిని ప్రేమించి ఇంటి పరువు తీస్తోందని తన ప్రియుడు నర్సింలుతో కలిసి కూతురుని బుజ్జమ్మ హత్య చేయించింది. నర్సింలును జహీరాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

### మీది న్యాయమైన
# పోరాటం

మొదటిపేజీ తరువాయి..

మిమ్మల్ని ముంబయికి ఆహ్వానిస్తున్నాను. మీరు మా ఆతిథ్యాన్ని తీసుకోండి. అదే సందర్భంలో ఈ దిశగా భవిష్యత్ కార్యాచరణపై చర్చించుకుందాం అని సీఎం కేసీఆర్‌ను ఉద్ధవ్ థాక్రే ఆహ్వానించారు. ఇప్పటికే మాజీ ప్రధదాని దేవెగౌడ, మమతా బెనర్జీ, స్టాలిన్ తదితరులు కూడా కెసిఆర్‌కు మద్దతు



పలికారు. ఇదిలావుంటే సిఎం కెసిఆర్ వరుస పర్యటనలతో బిజీ కానున్నారు.ఈ నెల 18న ముఖ్యమంత్రి కెసిఆర్ మేడారం జాతరకు వెళ్లనున్నారు. వన దేవతలైన సమ్మక్క, సారలమ్మకు కేసీఆర్ బంగారం సమర్పించి, మొక్కులు చెల్లించుకోనున్నారు. మేడారం జాతర నేటి నుంచి 19వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు కొనసాగనుంది. ఈ జాతరకు దాదాపు కోటి మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉంది. సీఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో సీఎస్ సోమేశ్ కుమార్, డీజీపీ మహేందర్ రెడ్డితో పాటు మంత్రులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇక సీఎం కేసీఆర్ 20వ తేదీన ముంబయికి వెళ్లనున్నారు. మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ థాక్రేతో కేసీఆర్ భేటీ కానున్నారు. ఈ నెల 21న నారాయణఖేడ్‌లో సంగమేశ్వర బసవేశ్వర ఎత్తిపోతల పథకానికి కేసీఆర్ శంకుస్థాపన చేయనున్నారు. 23వ తేదీన మల్లన్న సాగర్ రిజర్వాయర్‌ను కేసీఆర్ ప్రారంభించనున్నారు.

## రెండేండ్లలో సంగమేశ్వరపూర్తి

**మరో కోనసీమగా మారనున్న ఆందోళ్**

**సమీక్షలో మంత్రి హరీశ్‌రావు వెల్లడి**

సంగారెడ్డి,ఫిబ్రవరి16: రెండేండ్లలో సంగమేశ్వర ప్రాజెక్ట్ పూర్తి చేసి ఆందోల్ నియోజకవర్గానికి సాగునీరు అందిస్తామని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. తద్వారా ఆందోళ్ తప్పకుండా మరో కోనసీమ అవుతుందన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకం శంకుస్థాపన నేపథ్యంలో ఆందోల్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. నెత్తిన మంజీరానది ఉన్నా ఉమ్మడి రాష్ట్రంలో మెదక్ జిల్లా ప్రజలు తాగునీటికి కష్టాలు పడ్డారు. సాగు, తాగు నీటి కష్టాలను తీర్చేందుకు ఈ నెల 21న సీఎం కేసీఆర్ సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారని మంత్రి తెలిపారు. ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా 2 లక్షల ఎకరాలకు పైగా సాగునీరు అందిస్తామని అన్నారు. ఆందోల్ నియోజకవర్గంలోనే 1,61,000 లక్షలకు



సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. గోదావరి నీళ్లతో సంగారెడ్డి జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మంజీరా నదిపై ఒక్క చెక్ డ్యాం కూడా నిర్మించలేదు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంజీరాపై 14 చెక్ డ్యాంలు నిర్మించామని స్పష్టం చేశారు. రైతు కోసం ఆలోచించే ఒకే నాయకుడు కేసీఆర్ అని మంత్రి హరీశ్‌రావు తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, మదన్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఇదిలావుంటే కేంద్ర ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీ తగ్గించి రైతులను మోసిం చేసిందని మంతరి హరీష్ రావు అన్నారు. పేదలను పక్కన పెట్టి కార్పొరేట్ల కోసం పనిచేసే పార్టీ బీజేపీ అన్నారు. జిల్లాలోని జోగిపేటలో టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీకాకుళంలో బావుల వద్ద 40 వేల కరెంట్ మీటర్లు ఎందుకు పెట్టారో బీజేపీ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. మెడమీద కత్తి పెట్టినా బావుల వద్ద మీటర్లు పెట్టమని సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. విద్యుత్ సంస్కరణలు చేస్తేనే రాయితీలు ఇస్తామని కేంద్రం చెబుతుందని, బీజేపీ పాలిత రాష్ట్రలకు జాతీయ ప్రాజెక్ట్స్ ఇచ్చి.. తెలంగాణకు మాత్రం ఇవ్వడం లేదన్నారు. బీజేపీ వాళ్ళు తెలంగాణ కు తీరని అన్యాయం చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అతీగతి లేని పార్టీ అని విమర్శించారు. ఉచిత విద్యుత్ కోసం ఏడాదికి రూ. 12 వేల కోట్లు వెచ్చిస్తున్నామన్నారు.



## టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి అరెస్ట్

**కరీంనగర్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** ఏఐసిసి మాజీ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ పై అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ విశ్వం శర్మ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. కానీ కేసు నమోదు చేయని సందర్భాన్ని పురస్కరించుకొని అస్సాం సీఎం హేమంత్ శర్మ అరెస్ట్ చేయాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి అంజన్ కుమార్ కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ముందు ధర్నాకు బయలుదేరుతుంటే కరీంనగర్ టాస్కోఫోర్స్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి 3 టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.



రొడ్డ మధు జ్ఞాపకార్థం నిరాశ్రయులకు, చిన్నపిల్లలకు పండ్ల పంపిణీ చేసిన వారి కుమార్తె సౌమ్య



జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్తదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, జడ్పీ చైర్మన్, టి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా అధ్యక్షులు పాగల సంపత్ రెడ్డి, జిల్లా రైతుబంధు అధ్యక్షులు రమణా రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ సంపత్ రెడ్డి, పి.ఎ.సి.ఎస్. చైర్మన్ మహేందర్ రెడ్డి, డా. పగిడిపాటి సుగుణాకర్ రాజు తదితరులు



జగిత్యాల పట్టణ ప్రగతి నిధులు రూ. 76 లక్షలతో పట్టణంలోని అన్ని వార్డులకు ఎలక్ట్రిక్ స్తంభాల ఏర్పాటులో భాగంగా 37వ వార్డులో భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. పాల్గొన్న కౌన్సిలర్ అల్లే గంగసాగర్, నాయకులు వొద్ది రామ్మోహన్, దాసరి సుభాష్, ఎడిఈ జవహర్ నాయక్ ఏ.ఈ అశోక్ రెడ్డి, సిబ్బంది తదితరులు



హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలం కేంద్రం ఘనపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తిప్పరపు ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన సేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి. పాల్గొన్న యువసేన సభ్యులు సత్యం నాగులు, కిరణ్, బాబు, సంతోష్, రాజు, తదితరులు



## వాల్మీకి ఆవాసములో అన్నదానం

**జగిత్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లాలో గల వాల్మీకి ఆవాసంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ఉన్న పిల్లలకు నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్, నాయకులు వొద్ది రామ్మోహన్, అరుముళ్ల పవన్, తెలంగాణ సాంస్కృతిక సారథి సభ్యులు రాగుల పరుశరామ్ గౌడ్, ఏ. మహిపాల్, మల్లిక్, తేజ, రాజేందర్, ప్రవీణ్, అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆదర్శ్ క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ
# ఖాతాదారులను ఆదుకోండి

**కరీంనగర్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** ఆదర్శ్ క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ నిర్వాహకులు 2018 లో ఖాతాదారులందరిని మోసం చేసి, వారి కుటుంబాలను రోడ్డున పడవేసిందని వీరందరికి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆదుకొని, వారికి



తగిన న్యాయం చేయాలని ఖాతా దారులందరితో కలసి సొసైటీ న్యాయ సలహాదారు, బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డిని హైదరాబాద్ లో కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.... ఆదర్శ్ క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆమోదంతో 18 జనవరి 1999 రోజున గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో ఫౌండర్ చైర్మన్ గా ముఖేష్ మోడీ, మేనేజింగ్ డైరెక్టర్ గా రాహుల్ మోడీ లు స్థాపించారని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. తర్వాత 28 ఫిబ్రవరి 2008 లో సెక్షన్ 22 కో-ఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్ 2002 ప్రకారం అన్ని రాష్ట్రాలకు విస్తరింప చేసీ దేశ వ్యాప్తంగా 32 రాష్ట్రాల్లో 809 శాఖల్లో అడ్వైజర్లను నియమించి, వారి ద్వారా దేశ వ్యాప్తంగా సుమారు 21 లక్షలకు పైగా ఖాతాదారులను ఇందులో చేర్పించి ఒక్కోక్కరి వద్ద నుండి లక్షల్లో ఈ సొసైటీ లో డబ్బులు పొదుపు చేపించారు. ఈ సొసైటీ 2018 వరకు సక్రమంగా పని చేసిందని, ఇందులో పెట్టిన ఖాతాదారుల నిధులను ముఖేష్ మోడీ, రాహుల్ మోడీ లు ప్రక్కదారి పట్టించి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి) మరియు సెంట్రల్ రిజిస్ట్రార్ తదితర రాజ్యాంగ సంస్థలు తనిఖీలు చేసి ముఖేష్ మోడీ, రాహుల్ మోడీ లను జూన్ 2018 లో అరెస్ట్ చేసి వారి పై కేసులు నమోదు చేసి జైలుకు తరలించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 2 లక్షల 50 వేల మంది ఖాతాదారుల డబ్బులు 900 కోట్ల రూపాయల వ్యాపారం జరిగిందని, 2018 నుండి నేటివరకు ఆ డబ్బులు రాకపోయేసరికి మోసపోయామని భావించి కొన్ని కుటుంబాలు రోడ్డున పడ్డారని, ఇంకొంతమంది ఆత్మహత్యలు చేసుకున్నారని, నేటికి డబ్బులు వస్తాయో, రావో అని మానసిక వేదనకు గురవుతూ ఆనారోగ్యం పాలవుతున్నారని బేతి మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదర్శ్ క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ మూతపడడం వలన డిసెంబర్ 2018 లోఅహ్మదాబాద్కు చెందిన విశ్రాంత ఐ.ఏ.ఎస్ అధికారి హెచ్.ఎస్. పాటిల్ ను లిక్విడేటర్ ను నియమించి డిసెంబర్ 2019 వరకు కొనసాగించాలని ఉత్తర్వు ఇచ్చినారు. లిక్విడేటర్ కు ఇచ్చిన గడువు ముగిసినందున, అలాగే సమస్య పరిష్కారం కానందున నవంబర్ 2021 న మళ్ళీ పాటిల్ ను 28 నవంబర్ 2022 వరకు కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినారని మహేందర్ రెడ్డి తెలిపారు. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించి కేంద్ర మంత్రి అమిత్ షా తో మాట్లాడి సమస్యను పరిష్కరించి, ఖాతాదారు లందరికి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని సొసైటీ న్యాయ సలహాదారు, బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో మల్లా రెడ్డి, నంబయ్య, రాంచందర్ రావు, రాజేందర్,రాజీ రెడ్డి, దాస్, శ్రీనివాస్ మూర్తి, సదానందం, రామలింగేశ్వర్ రావు, మనోహర్, రవి కుమార్, అశోక్, భాస్కర్ రెడ్డి, రాజమణి, నారాయణ, రఘుపతి రావు ఉన్నారు.

## జాతీయ, స్వాభిమాన జాగృతం చేసిన సంత్ రవిదాస్

**కరీంనగర్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** జాతీయ భావాన్ని, స్వాభిమాన భావాన్ని జాగృతం చేసిన మహోన్నత వ్యక్తి సంత్ రవిదాస్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి కొనియాడారు. బిజెపి దళిత మోర్చా హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు లంక దాసరి గంగరాజు ఆధ్వర్యంలో బుధవారం



పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సంత్ రవిదాస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి, పాదరక్ష కార్మికులను సన్మానించారు. నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాహాజరైన జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... సంత్ రవిదాస్ సమాజ శ్రేయస్సు కోసం చేసిన సేవలు మరువలేనివన్నారు. మతమార్పిడికి గురి అయిన వారిని స్వధర్మంలోకి తీసుకు వచ్చేందుకు పునరాగమనాన్ని రవిదాస్ ప్రోత్సహించారని, భక్తి గీతాలతో భక్తి ఉద్యమాన్ని నడిపిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. రవిదాస్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని, ఆయన ఆశయ సాధన, లక్ష్యాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు పట్టణ కన్వీనర్ గంగిశెట్టి ప్రభాకర్, బింగి కరుణాకర్, దేవేందర్ రావు, గంగిశెట్టి రాజు హుజురాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు అంకతి శ్రీనివాస్, సబ్బని రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, ములుగురి నాగరాజ్, శశిధర్, మాడ సందీప్, బోరగల సారయ్య, పవన్, విజయ్, సమ్మిరెడ్డి, పోతుల సంజీవ్, గంట సంపత్, గడ్డం సమ్మయ్య, అజిత హరీష్, శాంతి కుమార్, సిరిపాటి వేణు, గంధం సారయ్య మరియు జిల్లా నాయకులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

**జనగామ జిల్లాలో.....**
**సంత్ రవి దాస్ జన్మదిన వేడుకలు**

జనగామ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆఫీస్ లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ఎస్ సి మోర్చా అధ్యక్షులు కొప్పు భాషా






సూచన మేరకు గొప్ప కవి విద్వాంసుడు, హిందూ ధర్మాన్ని తెలిపిన సంత్ రవిదాస్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అరుట్ల దశమంత్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ముక్క స్వామి ఆధ్వర్యంలో జరగగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ , ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు వారణాసి పవన్ శర్మ, ఎస్సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కేశపురం రవి, మోర్చా పట్టణ అధ్యక్షులు తోకల హరీష్, బీజేపీ సీనియర్ నాయకులు కొంతం శ్రీనివాస్, బింగి రమేష్, నరేష్, జిల్లా అధికార ప్రతినిధి గండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లాలో వివిధ మండల కేంద్రలలో సంత్ రవి దాస్ జయంతి వేడుకలు నిర్వహించారు. స్టేషన్ ఘనపూర్ లో మదాసి వెంకటేష్ ఆధ్వర్యంలో వివిధ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు సన్మానం చేశారు.

## కమిషనర్ కార్యాలయ ముట్టడికి వెళ్తున్న నాయకుల అరెస్ట్

**కరీంనగర్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ పై, అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిశ్వా శర్మ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా, జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేసి, 48 గంటలు గడిచిన కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయనందుకు నిరసనగా నగరంలోని



పోలీస్ కమిషనర్ కార్యాలయం ముందు నిరసన నిరసన తెలిపి, ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించ డానికి వెళుతున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కవ్వం పల్లి సత్యనారాయణ ,పీసీసీ కార్యదర్శి బొమ్మ శ్రీరాం చక్రవర్తి తో పాటు పలువురు నాయకులను అరెస్టు చేసి పోలీస్ శిక్షణ కేంద్రానికి తరలించడం జరిగింది.

ఈ సందర్భంగా కవ్వం పల్లి సత్యనారాయణ మాట్లాడుతూ..... అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిశ్వా శర్మ రాహుల్ గాంధీ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా, అన్ని పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ బుక్ చేసి అరెస్టు చేయాలని ఫిర్యాదు చేసి, 48 గంటలు గడిచిన కూడా ఎఫ్ఐఆర్ బుక్ చేయనందుకు నిరసనగా, ఈరోజు శాంతియుతంగా నగర పోలీసు కమిషనర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి, కమిషనర్ తో మాట్లాడడానికి వెళుతున్న మమ్మల్ని బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ శిక్షణ కేంద్రానికి తరలించడం జరిగింది. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని, సామాన్యుడి కో న్యాయం, ఉన్నోడి కో న్యాయం అన్న తీరుగా పోలీసులు వ్యవహరిస్తు న్నారని, వెంటనే హేమంత్ బిశ్వా శర్మపై క్రిమినల్ కేసులు నమోదు చేసి,అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అరెస్ట్ చేసిన వారిలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, పడాల రాహుల్, సమద్ నవాబ్, గుండేటి శ్రీనివాస్ రెడ్డి, లింగంపల్లి బాబు, బోనాల శ్రీనివాస్, సయ్యద్ అఖిల్, కుర్ర పోచయ్య, నాగి శేఖర్, సలీమ్ ఉద్దీన్, మామిడి సత్యనారాయణ రెడ్డి, ఏఁబ్ర, మామిడి అనిల్ కుమార్, గోపు మల్లారెడ్డి, ఎండి చాంద్ , ఇమ్రాన్, జాఫ నాగరాజు, కలీం షాహిన్ షా, మొసళ్ల రామ్ రెడ్డి, యనమల మంజుల, ముక్క భాస్కర్, పులి కృష్ణ, మందాడి వెంకట్ రెడ్డి, సానాది వెంకటేష్, కొండ హరీష్, నాగుల సతీష్, జీలకర్ర రమేష్ ఉన్నారు.

## వన దేవతలను దర్శించుకున్న మంత్రి ఈశ్వర్

**ధర్మపురి ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా కోట్లాది నిధులు సమకూర్చి ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతరలో బుధవారం ధర్మపురి శాసన సభ్యులు, రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ వనదేవ తలను దర్శించు కున్నారు. మొక్కులు చెల్లించు కున్నారు. ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సత్తెమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు రాజేశ్,



తదితర మంత్రికి సన్నిహితులు వెంట ఉన్నారు. సనాతన సాంప్రదాయాలకు, భక్తి ప్రపత్తులకు అనాదిగా నిలయమైన సుప్రసిద్ధ ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురిలో సమ్మక్క సారలమ్మలకు వంశపారంపర్య పూజారి బుధ వారం స్వయంగా మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం ఉదయం ముందుగా వరంగల్ జిల్లాకు చెందిన, వంశపారంపర్య పూజారి భైరవోయిన వెంకటయ్య ఆచార్యత్వంలో ప్రతిష్ఠలు, గ్రహబలులు నిర్వహించారు. ఉదయం భక్తజనం గోదావరిలో మంగళ స్నానాలు ఆచరించి, సమ్మక్క, సార అమ్మల గద్దెల వద్ద పసుపు, కుంకుమార్చనాది సాంప్రదాయ కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు, స్థానికులు పాల్గొన్నారు. ఉత్సవ కమిటి గౌరవాధ్యక్షులు అల్లకొండ నర్సయ్య, అధ్యక్షులు వొల్లెపు శంకర్, వంశపారంపర్య పూజారి బైరబోయిన వెంకటయ్య, ఉత్సవ ప్రత్యేక దేవాదాయ శాఖాధికారి దేవళ్ళ కిరణ్ కుమార్, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు 25,116 విరాళం అందజేసిన దాతలు

**కొడిమ్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం నకు ఉద్యోగరీత్యా బొంబాయిలో స్థిరపడిన గ్రామానికి చెందిన బైరి అశోక్ - చూడామణిల పెద్ద కుమారుడు, కోడలు మధుసూదన్ - రంజిత పెళ్లిరోజు సందర్భంగా ఆలయమునకు శాశ్వత చందాదారులుగా 25,116/-(ఇరవై ఐదు వేల ఒక వంద పదహారు) రూపాయలను విరాళముగా అందజేసినారు. అలాగే వారి చిన్న కుమారుడు కోడలు రిషికేశ్ - స్వాతి వారి పిల్లలు నిత్యశ్రీ, యశశ్రీ, కీర్తనలు సకుటుంబ సమేతంగా ఆలయమునకు విచ్చేసి విరాళం అందజేసిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి స్వామి వారి మంగళా శాసనాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



జగిత్యాల పట్టణము యావర్ రోడ్డు మరియు బైపాస్ రోడ్డు, రోడ్డు డెవలప్ మెంట్ ప్లానులు 100 ఫీట్లకు తయారు చేయుటకు గాను వరంగల్ నుండి రీజనల్ డైరెక్టర్ తనిఖీ చేయుటకు రావడము జరిగింది. ఇట్టి కార్యక్రమములో వారితో పాటు మునిసిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.




## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

**కొడిమ్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిస్వా శర్మ రాహుల్ గాంధీ పైన చేసిన అనుచిత వాఖ్యలను నిరసనగా అతనిపైన క్రిమినల్ కేసు పేట్టాలని డిమాండ్ చేస్తూ పి.సి.సి అధ్యక్షులు రేవంత్ రేడ్డి పిలుపు మేరకు జీల్లా యస్.పి కార్యాలయం ముట్టడి కార్యక్రమ నేపధ్యంలో బాగంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ, ఉప సర్పంచ్ గడ్డం జీవన్ రేడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి, రంజిత్, కళ్యాణ్, మండల యన్.యస్.యు.ఐ అధ్యక్షులు సింగిరేడ్డి వినోద్ రేడ్డి, బార్గవ్ రెడ్డి, వికాస్, అక్షిత్, తదితరులను అరెస్టు చేశారు.

## సిఎం జన్మదినం సందర్బంగా
# తెరాస రక్తదాన శిబిరం

**కరీంనగర్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముందస్తు జన్మదిన వేడుకల్లో భాగంగా కరీంనగర్ పట్టణంలో



రెండవ రోజు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్, కార్పొరేటర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తలతో కలిసి రక్తదానం చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** కారణజన్ముడు తెలంగాణ ఉద్యమ రథసారథి బంగారు తెలంగాణ నిర్మాత అపర భగీరథుడు ముఖ్యమంత్రి,



టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలలో భాగంగా జగిత్యాల జిల్లా ఆసుపత్రిలో కార్యకర్తలతో కలిసి రక్తదానం చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భోగ శ్రావణి ప్రవీణ్, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,వైస్ చైర్మెన్ గోలి శ్రీనివాస్, దావ సురేష్, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు, యూత్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# రాజకీయ అవినీతిపై తక్షణం చర్చించాలి !

దేశం అనేక సమస్యలు ఎదుర్కొంటోంది. ప్రజలు అన్ని రకాలుగా అవస్థలు పడుతున్నారు. కరోనా తగ్గు ముఖం పడుతున్నదన్న ఒక్క శుభ సంకేతం తప్ప వారికి ఎలాంటి ఆనందం లేదు. ఈ క్రమంలో రాజకీయ పార్టీలు పరస్పర విమర్శలు, రాజకీయ దూషణలతో కాలం గడుపుతూ..ఆనందిస్తున్నారు. ఎవరిని ఎవరు బాగా విమర్శించారన్నదే లక్ష్యంగా కనిపిస్తోంది. ప్రజలకు ఏ మాత్రం సబంధం లేని అంశాలు..దేశ భద్రతకు సంబంధించిన అంశాలు కూడా ఇందులో చోటుచేసుకుంటున్నాయి. నిజానికి రాజకీయ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే....ప్రజలపై ప్రేమ ఉంటే వారు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించాలి. దేశవ్యాప్తంగా సమస్యలపై చర్చించాలి. మోడీ పాలనపైనా..ఆయన తీసుకున్న నిర్ణయాలపైనా..ప్రజలకు వాటి వల్ల కలిగిన లాభనష్టాల పైనా హుందాగా చర్చించాలి. అలాగే తెలుగు రాష్ట్రాలతో పాటు ఆయా రాష్ట్రాల్లో ప్రజలు ఎదర్కొంటున్న సమస్యలను, పాలకుల తీరును చర్చించాలి. దీనివల్ల ప్రయోజనం ఉండగలదు. ప్రజలకు కూడా ఎవరేమిటో తెలుస్తుంది. అంతేగానీ సర్జికల్ స్ట్రయిక్స్..చైనా దాడుల గురించి కాదు. ఇది మన అంతరంగిక సమస్య.. దీనిని చర్చించడం..విమర్శించడం వల్ల ప్రపంచంలో మన పరువే పోతుంది. కనుక ఇలాంటి సమస్యలను పక్కన పెట్టి విద్య, వైద్యం, మంచినీటి సరఫరా, విద్యుత్, నిరుద్యోగం, ఆర్థిక మాంద్యం, పన్నుల వడ్డింపులు గృహనిర్మాణం తదితర సమస్యలపై చర్చించాలి. పెరుగుతన్న ధరలను చర్చించాలి. రైతులకు గిట్టుబాటు ధరలు ఎందుకు చెల్లించడం లేదో చర్చించాలి. అవినీతిపైనా చర్చించాలి. ఉద్యోగుల అవినీతితో పాటు రాజకీయ నాయకుల అవినీతిపై పెద్దగా చర్చించాలి. వారి ఆస్తులను వెల్లడించాలి. గుప్త ఆస్తుల వివరాలు బయటకు తెప్పించాలి. రాజకీయ నాయకులు కోట్లకు పడగలెత్తిన తీరు కళ్లకు కనిపిస్తోంది. కబ్జాలు చేయడం..కమిషన్లు పొందడం..వేలకోట్లు కూడబెట్టడం యధావిధిగా సాగుతోంది. ఇది క్షమించరాని విషయం. దీనిపై ప్రధానంగా చర్చించాలి. అదే ఇప్పుడు అవసరం తప్ప సర్జికల్ స్ట్రయిక్స్ జరిగాయా కాదా అన్నది కాదు. భారత సైన్యం ధైర్యసాహసాలను కానీ, శక్తి పాటవాలను కానీ ఎవరూ శంకించడానికి లేదు. వారి మనో ధైర్యం దెబ్బతీసే వ్యాఖ్యలు సరికాదు. భారత్‌కు పాక్ ఓ లెక్క కాదు. అలాగే చైనాతోనూ యుద్ధం చేయగల సత్తా ఉందని దివంగత సైనికదళాల చీఫ్ బిపిన్ రావత్ పదేపదే చెప్పారు. సైనిక నియంతృత్వ దేశాలలో మినహాయిస్తే, దాదాపుగా అన్ని దేశాలలోనూ సైన్యం ప్రభుత్వం అధీనంలోనే ఉంటుంది. ప్రభుత్వం నిర్దేశాలకు అనుగుణంగా సాయుధ బలగాలు వ్యవహరి స్తాయి. పాక్‌పై దాడికి అభినవ్ భింద్రా ఉదంతమే ఇందుకు నిదర్శనం. ఇకపోతే బిజెపి కూడా ప్రజల పక్షాన నిలబడడం నేర్చుకోవాలి. ప్రతిదీ విమర్శలు చేయడం.. ఎదురుదాడికి దిగి తప్పించుకోవడం కూడా సరికాదు. ఒక ప్రతిపక్ష నాయకుడి పుట్టుక గురించి నిందాపూర్వకంగా మాట్లాడడం అసోం సిఎం బిశ్వశర్మ సంకుచిత రాజకీయ మనస్తత్వాన్ని గుర్తు చేసింది. మన రాజకీయ విమర్శల్లో కుసంస్కారాన్ని సూచిస్తుంది. ఇకపోతే కొన్ని రోజులుగా తెలంగాణలో కరెంటు మీటర్ల రాజకీయం హీటెక్కింది. ఈ ఇష్యూపై కేసీఆర్, బీజేపీ మధ్య మాటల తూటాలు పేలాయి. తాజాగా దీనిపై క్లారిటీ ఇచ్చింది కేంద్ర సర్కార్. ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యాఖ్యలపై స్పందించింది కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ. కేంద్రమంత్రి ఆర్.కె.సింగ్ పేరుతో ప్రకటన విడుదల చేసింది. ఇటీవల జనగామ, భువనగిరి లో నిర్వహించిన బహిరంగసభల్లో కేంద్రంపై తీవ్ర విమర్శలు గుప్పించారు సీఎం కేసీఆర్. విద్యుత్ సంస్కరణల్లో భాగంగా కేంద్రం వ్యసాయ బోర్లు, బావుల మోటార్లకు మీటర్లు పెట్టాలని, మెడపై కత్తి పెట్టిందని ఆరోపించారు. అయితే, కేసీఆర్ ఆరోపణలు కేంద్ర విద్యుత్ శాఖ ఖండించింది. వ్యవసాయ బోర్లు, బావుల వద్ద మోటార్లకు విద్యుత్ మీటర్లు పెట్టాలని రాష్ట్రాల ను బలవంతం చేయట్లేదని స్పష్టం చేసింది.



పునరుత్పాదక ఇంధన వినియోగానికి సంబంధించి ఏ రాష్ట్రం పైనా ఇప్పటి వరకు ఒత్తిడి చేయలేదని తెలిపింది. సౌర విద్యుత్ కొనుగోలుకు రాష్ట్రాలను బలవంతం చేయట్లేదని, విద్యుత్ కొనుగోలు వ్యవహారాలన్నీ ఓపెన్ బిడ్ల ద్వారానే జరుగుతాయని కేంద్రం స్పష్టం చేసింది. ఆయా రాష్ట్రాలు విద్యుత్ అవసరాలకు అనుగుణంగా కొనుగోలు చేస్తాయని, ఇదంతా బహిరంగం గానే జరుగుతుందని తెలిపింది కేంద్రం. ఇందులో ఎలాంటి దాపరికం లేదని స్పష్టం చేసింది. సీఎం స్థాయి లో ఉన్న వ్యక్తి అపోహలు, అవాస్తవాలు మాట్లాడటం సరికాదని కేంద్రం స్పష్టం చేసింది. అయితే ఇందులో ఎవరు నిజమన్నది తేలాలి. కెసిఆర్ చూపిన డాక్యుమెంట్ నిజమా లేక కేంద్రం ఇచ్చిన సమాధానం నిజమా అన్నది ప్రజలకు తెలియచేయాలి. ఇలా ఎవరికివారు పరస్పర విమర్శలతో రాజకీయం గా లబ్దిపొందాలను కోవడం సరికాదు. కెసిఆర్ కేంద్రంపై యుద్ధం ప్రకటించగానే అన్ని ప్రాంతీయ పార్టీల నేతలు మెల్లగా మద్దతు తెలుపుతూ..ముందుకు సాగండి అన్న ప్రోత్సాహం ఇస్తున్నారు. అయితే వీరంతా కలసి పోరాడా ల్సింది బిజెపిపై కాదు..ముందుగా సమస్యలపై.. అవి రాష్ట్రంలో ఉన్నవైనా లేక కేంద్రంలో ఉన్నవైనా.. అధికారమే లక్ష్యంగా లేదా అధికారం నిలపుకునే ప్రయత్నం చేయడం కోసం అయితే సరికాదు. ఇలా ఇంకెంతో కాలం రాజకీయాలు చేయడం మానుకోవాలి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ విభజన రాజకీయాలంటూ ప్రజలను బురిడీ కొట్టించరాదు. బిజెపి ప్రజల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నది నిజం. అలాగే ప్రాంతీయ పార్టీల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇంచుమించి ఇవే పరిస్థితులు ఉన్నాయి. ముందుగా ఇంటగెలిచి రచ్చ గెలవాలి. రాష్ట్రాల్లో సమస్యలపై ప్రజల ఆందోళన లకు సమాధానం ఇవ్వాలి. మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడ సిఎం కెసిఆర్ పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దేశంలో మత తత్వానికి వ్యతిరేకంగా పోరాడు తున్నందుకు సిఎం కెసిఆర్‌ను అభినందిం చారు. మతతత్వశక్తుల మీద అద్భుతంగా పోరాడుతున్నారని అంటూ ప్రశంసలు గుప్పించారు. నిజానికి మతత్వానికి దేవేగౌడ నిర్వచనం ఏంటో చెప్పాలి. దేశ లౌకికవాద సంస్కృతిని, దేశాన్ని కాపాడుకునేందుకు మీమందరం మీకు అండగా ఉంటాం... మీ యుద్దాన్ని కొనసాగించండి.. మా సంపూర్ణమద్దతు మీకు ఉంటుం దని అంటూ దేవగౌడ తన మద్దతును ప్రకటించారు. లౌకికవాద సంస్కృతిపై ముందు స్పష్టత కూడా రావాలి. కేంద్రంపై యుద్దం చేయాలనుకుంటున్న వారంతా గతంలో తాము ఏం చేశామో ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇప్పుడు ఏం చేస్తున్నారో ప్రజల నుంచి వచ్చే విమర్శల ద్వారా తెలుసుకోవాలి. అలా చేయకుండా కేవలం కేంద్రంపై పోరాడితే ప్రజల మద్దతు కూడగట్టలేరి గుర్తించాలి. అవినీతి రాజకీయాలు, రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలు..చట్టాల ఉల్లంఘన తదితర అంశాలన్నింటినీ చర్చించడం ద్వారా ప్రలజను చైతన్యపరిస్తే మంచిది.




## సాహితీ ప్రేమికులైన పారకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# లక్ష్మీ కటాక్షం

వాసంతి పురానికి చివరన ప్రాచీన లక్ష్మీదేవి ఆలయం ఉంది. ఆ ఆలయం చాలా మహత్తు కలదని, పూర్వం ఓ ఋషి ఆ ఆలయాన్ని అక్కడ ప్రతిష్టించాడని, మంత్రోచ్చరణ చేసి అమ్మ వారిని ఏదయినా వరం కోరుకుంటే వెంటనే ఇస్తుందని చెబుతారు. ప్రతిరోజు పూజారి వెళ్ళి పూజాదికాలు ముగించుకుని వస్తాడు.రాత్రిళ్ళు లక్ష్మీదేవి వాసంతిపురాన్ని కాపాడుతుందని భక్తుల నమ్మకం. ఆ నమ్మకం నిజమే ఇంతవరకు వాసంతి పురంలో ఏ చెడు సంఘటనలు జరిగినట్లు లేవు. వాసంతి రాజు అయిన వీరదత్తుడు ఆ దేవి మహిమ విని లక్ష్మీదేవి ఆలయానికి మహారాణితో బయలుదేరాడు. అక్కడ లక్ష్మీదేవి ని చూడగానే భక్తిభావం తొణికిసలాడింది.ఆలయం ప్రక్కనే శిలాఫలకంపై ఇలా రాసి ఉంది. "ఎవరైనా మనసులో తమ కోరికను తలచుకుని స్మరిస్తే వెంటనే కోరిక ఫలిస్తుంది.లేకపోతే నీలో ఉన్న లోపాన్ని నీకు మంద్రస్థాయిలో వినిపిస్తుంది ".



అది చదువుకున్నాడు వీరదత్తుడు. వెంటనే దేవి మంత్రోచ్చరణ చేసి తలచుకున్నాడు. ఓ మంద్ర స్వరం వినపడింది " రాజా! నీకు వయోభారం మీద పడుతున్న రాజ్యం యువరాజుకు ఇవ్వలేదు.నీకు అధికార కాంక్ష ఉంది " అని వినపడింది. నిజమే అది విని రాజు తత్తరపాటుకు గురైనాడు. తదుపరి మహారాణి గారు దేవిని స్మరించింది.వెంటనే కోరిక ఫలించింది. "నీకు మనవడిని ఎత్తుకోవాలని, ఆ ముచ్చట చూడాలని కోరిక ఉంది " అని వినిపించింది.ఆ మాటకు మహారాణి దేవిని స్మరిస్తూ "అవును తల్లి అదే నా కోరిక " అంది దేవికీ నమస్కరిస్తూ.రాజు, రాణి అక్కడ నుంచి కదిలారు. మరుసటి రోజు వీరదత్తుడు తన కుమారుడు స్వప్నదత్తుని పిలిచి " ఈ రాజ్య భారం నీకు అప్పగించి మేము విశ్రాంతి తీసుకోవాలి అనుకుంటున్నాం.మీరు ముందుగా లక్ష్మీదేవి ఆలయానికి వెళ్ళి ఆ దేవి ఆసిస్తులు తీసుకుని రండి " అని ఆజ్ఞాపించాడు. " సరే" అని తల్లిదండ్రులకు నమస్కరించి వెళ్ళాడు స్వప్నదత్తుడు.

స్వప్నదత్తుడు ఒక్కడే ఆలయానికి చేరుకుని ప్రదక్షిణలు , మంత్రోచ్చరణ చేసి, పూలమాల దేవి మెడలో అలంకరించి భక్తి ప్రపత్తులతో వేడుకున్నాడు. వెంటనే ఓ స్వరం వినపడింది.

"నీలో ఎటువంటి కల్మషాలు లేవు, మోసం, కుట్ర, కుతంత్రాలు లేవు.నీకు అన్నిటా విజయం కలుగుతుంది. ఈ రాజ్యానికి రాజువు అవుతావు "అని వినిపించింది. ఆ వెంటనే ఆలయంలో ఓ దివ్య వెలుగు వెలిగింది.గంటలు మోగాయి. దేవి తలలోనుంచి ఓ పుష్పం కిందపడింది.అక్కడ ఓ ఖడ్గం ఉంది.స్వప్నదత్తుడు ఆ ఖడ్గం తీసుకున్నాడు, దానిపై ఇలా రాసి ఉంది. " రాజ్య కాంక్ష తో కాకుండా, సంక్షేమ రాజ్యం ఉండేలా పరిపాలన సాగించు "అని రాసివుంది.స్వప్నదత్తుడు మరోసారి దేవికి నమస్కరించి వెంటనే వాసంతి పురానికి బయలుదేరాడు. తల్లిదండ్రులను కలసి వారి పాదాలకు నమస్కరించి " అమ్మా! దేవి కటాక్షం, లక్ష్మీ దేవి కటాక్షం అందుకున్నాను.ఇదిగో ఖడ్గం " అని చెప్పాడు.

అ మాటకు తల్లిదండ్రులు పులకించి పోయారు. వీరదత్తుడు కుమారుని కౌగలించుకుని "ఇక ఈ రాజ్యం నీదే, నువ్వే పరిపాలించు, మరో విషయం ప్రక్క రాజ్యం రత్నపురం మహారాజు తన కుమార్తె సౌగంధిక ను నీకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు "అని చెప్పి రత్న పుర మహారాజుకి కబురు పెట్టాడు. రత్న పుర రాజు సమ్మతిని తెలియజేసి లక్ష్మీ కటాక్షం పొందిన స్వప్న దత్తునికి తన కుమార్తెని ఇచ్చి వివాహం చేశాడు.అప్పటినుండి ఆ రాజ్యం లో ఏ కరువు, విపత్తు రాలేదు. ప్రజానుర0జకంగా పాలిస్తున్నాడు స్వప్నదత్తుడు. ప్రక్క రాజ్యాలలో కొన్ని విపత్తులతో అల్లాడుతుంటే ,వాసంతి పురం సౌభాగ్యాలతో ఉండటంతో ఇదంతా లక్ష్మీ కటాక్షం అని దృడంగా నమ్మాడు స్వప్నదత్తుడు.

..కనుమ ఎల్లారెడ్డి.
93915 23027.

## ఐదేళ్లు అధికారం ఇస్తే పంజాబ్‌ను తీర్చిదిద్దుతాం

**వ్యవసాయాన్ని పండుగచేసి చూపుతాం**
**యువతకు ఉద్యోగావకాశలు కల్పిస్తాం**
**ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం బీజేపీ**
**కాంగ్రెస్, ఆమ్ ఆద్మీలపై విమర్శల దాడి**
**కర్తార్‌పూర్‌ను పాక్‌కు వదిలిన పాపం కాంగ్రెస్‌దే**
**పంజాబ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ**

చండీఘడ్,ఫిబ్రవరి16(ఆర్ఎన్ఎ): పంజాబ్‌లో పోలింగ్ తేదీ దగ్గర పడుతోంది. దీంతో.. రాష్ట్రంలో అన్ని పార్టీలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి .. కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ, అమరీందర్‌సింగ్ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తుండగా.. ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోడీ కూడా రంగంలోకి దిగారు.. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలను టార్గెట్ చేస్తే విమర్శల వర్షం కురిపిస్తున్నారు.. పఠాన్ కోట్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న మోడీ.. పంజాబ్ ప్రజల కోసం పనిచేసే అవకాశం బీజేపీకి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.. ఒక్క ఐదేళ్లు ఛాన్స్ ఇచ్చి చూడండి.. పంజాబ్ రూపు రేఖలు మొత్తం మార్చివేస్తామని ప్రకటించారు. తాము నూతన పంజాబ్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. ప్రజలు ఒకసారి తమకు మద్దతిస్తే, ఇక వదిలిపెట్టరని చెప్పారు. ఇక, కాంగ్రెస్ ఒరిజినల్ అయితే ఆమ్‌ఆద్మీ పార్టీ దాని జిరాక్స్ అంటూ ఆరోపణలు గుప్పించిన ఆయన.. ఒకరు పంజాబ్‌ను లూటీ చేస్తే.. మరొకరు ఢిల్లీలో స్కామ్‌లకు పాల్పడ్డారని ఆరోపించారు. పంజాబ్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే ఐదేళ్లలో వ్యవసాయం, వాణిజ్యం,పరిశ్రమలు లాభసాటిగా మారుతాయని అన్నారు. ఫిబ్రవరి 20న పంజాబ్ ఎన్నికలు జరగనున్నాయి. మీకు సేవ చేయడానికి నాకు ఐదేళ్లు సమయం ఇవ్వండి అని ప్రధాని కోరారు. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ నేరాల్లో భాగస్వాములని ఆరోపించారు. డ్రగ్స్, మద్యం... పంజాబ్‌కు కాంగ్రెస్ మాదక ద్రవ్యాల జాఢ్యాన్ని తీసుకొచ్చిందని, ఢిల్లీ యువతను ఆమ్ ఆద్మీ పార్టీ మద్యంలో ముంచేందుకు ప్రయత్నిస్తోందని చెప్పారు. పంజాబ్‌ను కాంగ్రెస్ అవమానించింద న్నారు. పఠాన్‌కోట్‌లో ఉగ్రవాద దాడి అనంతరం మన సైనికుల ధైర్యసాహసాలు, శక్తిసామర్థ్యాలను కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారని గుర్తు చేశారు. అమర వీరుల కీర్తిప్రతిష్ఠలను దెబ్బతీస్తున్నారన్నారు. పుల్వామాలో సైనిక వాహనంపై ఉగ్రవాద దాడి సమయంలో మన సైనికుల ధైర్యసాహసాలను కూడా ప్రశ్నిస్తున్నారన్నారు. కాంగ్రెస్‌లో వ్యక్తమవుతున్న ఇటువంటి అభిప్రాయాలను కెప్టెన్ అమరీందర్ సింగ్ అప్పట్లో ఆపారని చెప్పారు. ఇప్పుడు ఆయన కూడా ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేశారన్నారు. కాంగ్రెస్‌కు మరోసారి అవకాశం ఇస్తే, పంజాబ్ భద్రతను ప్రమాదంలోకి నెట్టేస్తుందని హెచ్చరించారు. కర్తార్‌పూర్ సాహిబ్ గురుద్వారా...1984లో సిక్కులపై జరిగిన దాడుల నిందితులను బీజేపీ ప్రభుత్వం కటకటాల వెనుకకు నెట్టిందన్నారు. 1947లో దేశ విభజన జరిగినపుడు కర్తార్‌పూర్ సాహిబ్ పాకిస్థాన్‌లో కలవడంలో కాంగ్రెస్ పాత్రను ప్రశ్నించారు. 1965 యుద్ధం సమయంలో కూడా దీనిని వెనుకకు తీసుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నించలేదన్నారు. 1971 యుద్ధం సమయంలో 90 వేల మంది పాకిస్థానీ సైనికులను భారత దేశం విడిచిపెట్టిందని, కర్తార్‌పూర్ సాహిబ్ గురుద్వారాను భారత దేశానికి ఇస్తేనే ఈ సైనికులను విడిచిపెడతామని షరతు పెట్టి ఉండవలసిందని అన్నారు. వంశపారంపర్య రాజకీయాలపై... తాము ఎక్కడ గెలిచినా, రిమోట్ కంట్రోల్ ప్రభుత్వాన్ని తొలగిస్తామని, బుజ్జగింపులు, వంశపారంపర్య రాజకీయాలను దూరం చేస్తామని అన్నారు. సంత్ రవిదాస్ సిద్ధాంతాలను కేంద్ర ప్రభుత్వం పాటిస్తోందన్నారు. అంతకుముందు మోదీ ఢిల్లీలోని కరోల్‌బాగ్‌లో ఉన్న శ్రీ గురు రవిదాస్ విశ్రామ్ ధామ్ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. హిందూ క్యాలెండర్ ప్రకారం మాఘ మాసం పౌర్ణమి రోజు అయిన మాఘ పూర్ణిమ నాడు రవిదాస్ జయంతిని జరుపుకుంటారు. గురు రవిదాస్ జయంతి దృష్ట్యా ఎన్నికల సంఘం పంజాబ్ ఎన్నికలను ఫిబ్రవరి 14న ఫిబ్రవరి 20కి ఒక వారం వాయిదా వేసిన విషయం తెలిసిందే..

# అలుపెరుగని పోరాట యోధుడు లోక్ సత్తా శ్రీనివాస్


నరెడ్ల శ్రీనివాస్ అంటే తెలియక పోవచ్చు కాని, లోక్ సత్తా శ్రీనివాస్ అనగానే ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితమే. చాలా మంది ఆయనను లోక్ సత్తా శ్రీనివాస్ అనే పిలిచేవారు. సామాజిక న్యాయం, ఉద్యమాలకు ఆయన కేర్ ఆఫ్ అడ్రస్ గా నిలిచారు. ఉత్తర తెలంగాణలో గత ఆ నాలుగు దశాబ్దాలుగా కొనసాగిన సామాజిక ఉద్యమా లతో ఆయన భాగస్వామ్యం లేని ఉద్యమమే లేదంటే అతిశయోక్తి కాదు.

లోక్ సత్తా ఉద్యమ సంస్థతో గత పాతికేళ్లుగా ఆయనకు విడదీయరాని సంబంధం ఉంది. లోక్ సత్తా అంటే శ్రీనివాస్. శ్రీనివాస్ అంటే లోక్ సత్తా అని పేరెన్నిక గన్నారు.అవినీతి, అన్యాయాలు అక్రమాలపై నిరంతరమైన పోరాటాలు చేశారు. ఎన్నో విజయాలు సాధించారు. కరీంనగర్ లో ఉన్న అన్ని ఉద్యమ వేదికలు ఆయనవే. గత సామాజిక ఉద్యమా లతో ఆయనకు విడదీయరాని బంధం సంబంధం అనుబంధం ఉన్నాయి. ఆయన ప్రతి ఉద్యమం లో క్రియాశీలక పాత్ర పోషించారు. వాస్తవానికి ఉద్యమాలను నిర్మించా రంటే సమంజసంగా ఉంటుంది. ఉద్యమాల నిర్వహణలో అలుపెరగక, ఏనాడూ రాజీ పడక, మొక్కవోని ధైర్యంతో, చెక్కు చెదరని ఆత్మవిశ్వాసంతో, అకుంఠిత కార్యదీక్ష తో, అంకిత భావంతో, అన్నింటినీ మించి చిత్తశుద్ధితో, ఉద్యమాలలో మమేకమైన పోరాట యోధుడు.

1955లో కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం కందుగుల గ్రామంలో నిరుపేద కుటుంబంలో నరెడ్ల శ్రీనివాస్ జన్మించిన శ్రీనివాస్...యూనియన్ బ్యాంకులో ఉద్యోగం చేస్తూ, బ్యాంకు మేనేజర్ గా ప్రమోషన్ మీద కొంత కాలంగా రాష్ట్రం విడిచి వెళ్ళిన సందర్భంలోనూ, ఏనాడూ ఉద్యమ కార్యాచరణను ఆయన వదిలి పెట్టలేదు. వినియోగదారుల మండలి తరపున వందలాది కేసులు వేసి హక్కులను పరిరక్షిం చేందుకు కృషి చేశారు. అవినీతి అధికారులను ఏసీబీకి పట్టించడం లో కృషి చేసిన వారిని సన్మానించి ప్రోత్సహించేవారు. పాలకుల తప్పులను, ప్రభుత్వ పాలసీల్లోని లోపాలను ఎత్తి చూపడంలో, ప్రజా సమస్యలతో పాటు, సామాన్య బాధితుల న్యాయం కోసం పోరాడ డంలో ఆయన వ్యక్తిత్వం అనన్య సామాన్యం.

ఉమ్మడి రాష్ట్ర వినియోగదారుల మండలి అధ్యక్షుడిగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో అందరికీ అందు బాటులో ఉండేలా కిరాయి ఇల్లు వేదికగా, కరీంనగర్ వినియోగ దారుల మండలి నిర్వాహక బాధ్యునిగా, వేలాది కేసులను ఆయన పరిష్కరించారు. అన్యా యానికి గురైన వారు తమకు న్యాయం తప్పక జరుగుతుందని నమ్మకంతో, లోక్ సత్తా ఆఫీసును వెతుక్కుంటూ వచ్చేవారు. వారి సమస్య పరిష్కారం అయ్యే దాకా సలహాలు సూచనలు అందించ డమే కాక, వెంట ఉండి సహకరించే వారు.

హుజురాబాదులో జన్మించిన 69ఏళ్ళ శ్రీనివాస్... విద్యార్థి జీవితం లోనే ప్రగతిశీల భావాలు కలిగి, ఆనాటి పోరాట, విప్లవ యోధుల సాహచర్యంతో




ఎదిగారు.
1970వ దశక ప్రారంభంలో మిత్రులతో కలిసి హుజురాబాద్ లో సాహితీ సంస్థ స్థాపనకు చొరవ చూపి, మహాకవి శ్రీశ్రీని ఆహ్వానించి, హుజురాబాద్ లో సమావేశాలు నిర్వహించడంలో ప్రధాన పాత్ర పోషించారు.

కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్ కాలేజీలో డిగ్రీ, ఉస్మానియాలో పీజీ పూర్తి చేసి, కరీంనగర్ యూనియన్ బ్యాంక్ లో ఉద్యోగంలో చేరారు.

ప్రగతి శీల, భావజాల పరిధిని విస్తృత పరుచుకుని, తనలాంటి భావాలున్న వారితో జత కట్టారు. ఒకనాడు జర్నలిస్టులకు వేదికగా, ఎందరో జర్నలిస్టులను తయారు చేసి, జర్నలిస్టుల తయారీ కర్మాగా రంగా విలసిల్లిన, విజయ కుమార్ సంపాదకత్వంలో వెలువ రించిన 'జీవగడ్డ పత్రికలో వారం వారం 'పెన్నుపోటు' పేర కాలమిస్టు గా పని చేశారు.

ఆకాలంలో జీవగడ్డలో పని చేసిన అల్లం నారాయణ, ఘంటా చక్రపాణి, ఆనాడు జిల్లాలో విధులు నిర్వర్తించిన సీనియర్ జర్నలిస్టు మిత్రులు దేవులపల్లి అమర్, దామెర్ల సాయిబాబా, ఎస్. కే.జకీర్ తదితరులతో సాన్నిహిత్యాన్ని పెంచుకున్నారు.
కరీంనగర్ వినియోగదారుల మండలి స్థాపించి వినియోగ దారుల పరిరక్షణ చట్టం కింద, రశీదో, బిల్లో, ఏ చిన్న ఆధారం తోనైనా సరే, ఫోరం కోర్టుల్లో వేలాది కేసులు వేస్తూ మోస పోయిన వినియోగ దారులకు లక్షలాది రూపాయల నష్ట పరిహారాలు వచ్చేలా కృషి చేశారు. అలాగే సమాచార హక్కు చట్టాన్ని మరొక ఆయుధంగా చేసుకుని సామాన్య లకు అండగా నిలిచారు. ఈ చట్టం కింద భూ కబ్జాలు, గ్రానైట్ రాళ్ళ కుంభకోణాల లాంటివి బహిర్గత పరిచి, ప్రభుత్వానికి కోట్ల రూపాయల లబ్దిని చేకూర్చారు. లోక్ సత్తా బాధ్యునిగా, జయప్రకాష్ నారాయణను కరీంనగర్ పలు మార్లు రప్పించి, చిత్తశుద్దితో పని చేశారు.సమాజంలోని అవినీతి అక్రమాలపై అలుపెరుగని, అవిశ్రాం త పోరాటం చేసి, ఆశయ సాధనకు కృషి చేసిన పోరాట యోధుడు, నరెడ్ల చివరికి కరోనా మహమ్మారి తోనూ పోరాటం చేసి, ఓటమి పాలై, పోరాట యోధుని గానే తనువు చాలించారు. ఆయన పోరాటం ఎందరికో స్ఫూర్తి దాయకం అయిందనేది వాస్తవం.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# పల్లె ప్రజల ఉద్యమ గొంతుంక 'పొత్తి'

నేటి యువత స్మార్ట్ ఫోన్ కు బానిసయ్యింది. సెల్ ఫోనే ప్రపంచం అయిపోయింది. కాసేపు సమయం దొరికితే చాలు మొబైల్ ఓపెన్ చేసి కాలక్షేపం చేస్తున్నాం. పుస్తకపఠనం పైన ఆసక్తి అంతమవుతుంది. ఇలాంటి కాలంలో యువకుడైన నర్రా ప్రవీణ్ ఎందరికో స్ఫూర్తిగా నిలిచే విధంగా , యువతను ఆకట్టుకునే రీతిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి యువ రచయితగా బయలుదేరాడు.
నర్రా ప్రవీణ్ రెడ్డి మనకందించిన చైతన్యధార , నవ నవల 'పొత్తి'. ఈ నవలలో, నిజంగానే ఒక్కొక్క దృశ్యం కండ్ల ముందు కదలాడుతున్నట్లుగా అనిపిస్తోంది. ఎంతో గొప్పగా , వాస్తవికంగా ఉద్యమాన్ని, పల్లె పరిస్థితులనూ, మట్టిబిడ్డల జీవితాన్ని , బలాహీన వర్గాల పేదరికపు ఇండ్లలోని పరిస్థితులను అక్షరీకరించిన మట్టి మనుషుల నవల 'పొత్తి'. మాండలీకభాషలో వచ్చిన ఈ నవల కనుమరుగవుతున్న పల్లె పదాల సొగసును ఆసాంతం పొందుపరుచుకుంది.
పల్లె జీవితం ప్రధానంగా కనిపించే ఈ నవలలో పల్లె ఒడిలో తిరుగాడే పశువుల గురించీ వర్ణించబడింది. కడు పేదరికంలో ఉన్న యాదమ్మ బంగారం(నవలలో బర్రె ముద్దు పేరు) అనే ఓ నోరు లేని జీవాన్ని పెంచుకున్న తీరు ఆసక్తిదాయకం. బంగారాన్ని తన సొంత బిడ్డలా సాదుకోవడం, దాని పైన ఎంతో ప్రేమ చూపించడం, మనం ఈ నవలలో చూస్తాం. ఈ సన్నివేశాలలో యాదమ్మ పాత్ర మనల్ని ముచ్చట గొలుపుతుంది. మురిపిస్తుంది. నవలను మెరిపిస్తుంది. మెప్పిస్తుంది కూడా. పల్లెల్లో నివసించే వారికి ఇతరుల పట్ల, జీవుల పట్లా ఉన్న ఆప్యాయతా అనురాగాలతో పాటు వారి నిష్కల్మష స్వభావాన్ని నవల అంతర్గతంగా ప్రతిబింబిస్తుంది.

ఐక్యతను, కలుపుగోలుతనపు అవసరాన్ని తెలిపే చిన్నచిన్న సంఘటనలు నవలాకారుడు సమసమాజాన్ని ఆశిస్తున్నట్లు చెప్పకనే చెబుతున్నవి. శంకర్, గంగ ల ప్రేమ ఆంతర్యం అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించిన వెంటనే తన సొంత కొడుకు (శంకర్) యొక్క కులాంతర వివాహానికి అంగీకరించిన మల్లారెడ్డి సీన్ మనల్ని కట్టిపడేస్తుంది.
క్యాంపుస్ లో ఉద్యమం పురుడోసుకుంధని విన్నం. ఈ నవల నాటి రోజుల్లో ఉద్యమంలో ఉన్న వారికి మరలా ఆయా సంఘటనలనూ, ఆ దృశ్యాలను తిరిగి గుర్తు చేసేటట్లుగా సాగింది. లాఠీ దెబ్బలు, రబ్బర్ బుల్లెట్లు వంటి పదాలు ఈ నవలలో చదివినపుడు నేను కన్నీళు కార్చాను. ఉద్యమంలో నేనూఉన్నట్లు, పరిగెత్తుతున్నట్లు ఫీల్ అయ్యాను. బాధపడ్డాను. ఉద్యమం అంటే తెలువని వారికి ముఖ్యంగా ఆనాడు చిన్నపిల్లలుగా ఉన్నవారికి నేడు ఆ ఉద్యమాన్ని పరిచయం చేసే పద్ధతిలో ప్రవీణ్ ఈ నవలా రచన చేసారు. తద్వారా ఒక చరిత్రను రికార్డ్ చేశారు.అసలు క్యాంపుస్ లో ఉద్యమం ఎలా రగిలిందో, ఎందుకు మొదలయ్యిందో విద్యార్థులు ఉద్యమంలో ఎలా ఉద్యమించారో ఈ నవల తెలిపింది. ఉద్యమాన్ని ముందుండి నడిపించిన విద్యార్థి నాయకులను, క్యాంపస్ అంతా దద్దరిల్లేలా జై తెలంగాణ అంటూ గర్జించిన విద్యార్థును, వారిలోని ఉద్యమం స్ఫూర్తిని మనలో రగల్చడానికి ఈ నవల ఒక దారిదీపం. అట్లా పొత్తి ఉద్యమానుభుతుల గని.

మొత్తంగా పల్లె ప్రజల జీవితాన్ని, క్యాంపస్ లోని ఉద్యమాన్ని రెండు పాయలుగా నడిపించి




వర్ణించారు ప్రవీణ్. అంతేగాకుండా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకై జరిగిన పోరులో కవుల, కళాకారుల ఆట, పాటల ప్రాధాన్యత ఇందులో చోటు చేసుకుంది. పాటలతో నవల ఉండడం చాలా నచ్చింది. కొత్తగా ఉంది. పల్లెల్లోని ప్రజలు ఎలా ప్రభావితం అయ్యారో, వారు తెలంగాణ రాష్ట్ర సాధనకై చేసిన రణం ఎలా ఉందో ఈ నవలలో వ్యక్తపరిచారు రచయిత. అందుకే ఇది పల్లె ప్రజల ఉద్యమ గొంతుంక.

ఉద్యమంలో కలిసిన రెండు మనసుల గాధను, ఆ జంట కులనిర్మూలనకై, సమసమాజ స్థాపనకై కలిసిన తీరును యెంతో ఆహ్లాదకరంగా , చక్కగా వివరించడం అద్భుతం. 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమంలో తొలి అమరుడు 'శంకర్' పేరును ఈ నవల కథానాయకుడిగా తీసుకోవడం ద్వారా మరలా అమరుడు శంకర్ యాది జేసుకున్నట్లుగా ఉంది. నేటి యువత తిరిగి నవలల వైపు ఆసక్తి చూపే విధంగా 'పొత్తి'ని నిత్యనూతనంగా నర్రా ప్రవీణ్ రాయడం సాహిత్యానికి ఊపిరిపోయాడమే. మా వంటి వారికి ఆయనో ప్రేరణగా, స్ఫూర్తిగా నిలవడమే.

–కంభాలపల్లి మల్లేష్
63046 18923

### వైభవంగా ప్రారంభమైన

# జనజాతర

మొదటిపేజీ తరువాయి..

పరిసరాలు భక్తజన సంద్రంగా మారాయి. ఆసియాలోనే అతిపెద్ద ఆదివాసీల ఉత్సవం మేడారం మహాజాతర బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. మంత్రి సత్యవతి అక్కడే ఉండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. పూజల తర్వాత కన్నెపల్లి నుంచి సారలమ్మ బయలుదేరింది. మొదటి రోజు సమ్మక్క భర్త పగిడిద్దరాజు, సారలమ్మ, గోవిందరాజులు మేడారం చేరుకున్నారు. మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల నుంచి డోలు వాయిద్యాలు, శివసత్తుల నృత్యాల నడుమ సమ్మక్క భర్త పగిడిద్దరాజును తీసుకొని నిన్న పాదయాత్రగా పూజారులు మేడారానికి బయలుదేరారు. 24 గంటలపాటు పాదయాత్ర సాగిన తర్వాత బుధవారం సాయంత్రం పగిడిద్దరాజు మేడారం చేరుకున్నారు. అలాగే కన్నెపల్లి నుంచి సారలమ్మను, ఏటూరునాగారం మండలం కన్నాయిగూడెం నుంచి గోవిందరాజులును మేడారం తీసుకొచ్చారు. మేడారంలోని సమ్మక్క-సారలమ్మ ఆలయంలో ఆదివాసీ సంప్రదాయ పద్ధతులను అనుసరిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేడారం గద్దెలపై సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులును గద్దెలపై కొలువుదీర్చారు. దీంతో మేడారం మహాజాతర అట్టహాసంగా ప్రారంభమైంది.సమ్మక్క సారలమ్మల జాతర బుధవారం నుంచి ఈ నెల 19వ తేదీ వరకూ నాలుగు రోజుల పాటు వైభవంగా జరగనుంది. రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు వస్తారు. మేడారం కన్నెపల్లిలోని సారాలమ్మ దేవాలయంలో సారలమ్మకు ఆదివాసీలు పూజలను నిర్వహించడంతో సారలమ్మను



మేడారంకు పయనమైంది. మరో వైపు ఏటూరునాగారం మండలం కొండాయి నుంచి పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు తీసుకొచ్చి గద్దెలపై ప్రతిష్టించనున్నారు. మూడంచెల పోలీస్ భద్రత మధ్య సారలమ్మ దేవత తరలింపు కార్యక్రమం చేపట్టారు. ఆదివాసీ ఆచార సాంప్రదాయాలతో వనదేవత తరలింపు కొనసాగుతుంది. పూనాకాలు, డోలు వాయిద్యాలు మధ్య సారలమ్మ మేడారంకు పయనమైంది. తరలించే మార్గంలో ఇరువైపుల సారలమ్మ దర్శనం కోసం భక్తులు ఎదురుచూస్తున్నారు. మేడారం ఆధ్యాత్మిక శోభతో వెలిగి పోతుంది. గద్దెపై సారలమ్మను ప్రతిష్టించగానే తొలిరోజు ఘట్టం పూర్తవుతుంది. ఇదే సందర్భంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవార్లకు నిలువెత్తు బెల్లాన్ని బంగారం కానుకగా సమర్పిస్తున్నారు. ఉదయం నుంచే గుడిసెలు ఏర్పాటు చేసి ముంగిళ్ల వద్ద రంగవల్లులతో అందంగా అలంకరించారు. అమ్మవార్లకు బెల్లం చీరెసారెలు, ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. వనదేవతలను దర్శించుకొని తన్మయత్వానికి లోనవుతున్నారు. బుధవారం ఉదయం నుంచి పెద్దఎత్తున పెరిగింది. దీంతో క్యూలైన్లు కిక్కిరిశాయి. జంపన్న వాగులో స్నానాలు ఆచరించిన అనంతరం అమ్మవార్ల దర్శనానికి వస్తున్నారు. దర్శనానికి రెండు గంటల సమయం పడుతోందని భక్తులు చెబుతున్నారు. మరోవైపు జాతరలో కొబ్బరి కాయలు, బంగారు(బెల్లం) ధరలు కొండెక్కాయని భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొబ్బరి కాయ రూ.50, బెల్లం కేజీ రూ.80 నుంచి 120 వరకు అమ్ముతున్నారని భక్తులు మండిపడు తున్నారు.

మొదటిరోజు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

సమ్మక్క-సారలమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. అమ్మవార్లకు నిలువెత్తు బంగారం సమర్పించారు. ఇసుకేస్తే రాలనంత జనం ఉండటంతో.. పరిసరాలు కోలాహలంగా మారాయి. మేడారం పరిసరాల్లో ఎటు చూసిన గుడారాలు వెలిశాయి. భక్తి పారవశ్యంతో ఉప్పొంగుతుండగా.. కోరిన కోర్కెలు తీర్చి చల్లగా చూడాలని దేవతల్ని కోరుకుంటున్నారు కన్నెపల్లి ఆలయంలో సారలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో పెద్ద సంఖ్యలో వాహనాలు వస్తుండడంతో మేడారం జాతరకు వెళ్లే పలు మార్గాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు. పలు గ్రామాల మీదుగా వన్ వేను పోలీసులు అమలు చేస్తున్నారు. భూపాలపల్లి జిల్లా దూదేకులపల్లి మీదుగా వెళ్లేందుకు అనుమతి ఇవ్వడం లేదు. కమలాపూర్, రాంపూర్, గొల్లబుద్దారం, భూపాలపల్లి ప్రజలు దూదేకులపల్లి మీదుగా రావొద్దని భూపాలపల్లి ఎస్పీ సూచించారు. ఆయా గ్రామాల వారంతా ప్రజలు ఘన్‌పూర్ క్రాస్ రోడ్డు మీదుగా మేడారం వెళ్లాలని సూచించారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, ఈ మేరకు భక్తులు సహకరించాలని కోరారు.

### మోడీ మళ్లీ తెలంగాణను

# ఆంధ్రాలో కలుపుతారేమో

మొదటిపేజీ తరువాయి..

దేశంలోని రైల్వేలు, ఎయిరిండియా, జీవిత బీమా లాంటి అనేక సంస్థలను మోదీ అమ్మేస్తుండు.. మీరు ఓ నాలుగు రోజులు అవకాశం ఇస్తే తెలంగాణను తీసుకుపోయి మళ్లీ ఆంధ్రాలో కలిపేస్తడని అన్నారు. అంతేనా అంటే మమ్మల్ని కూడా అమ్మేస్తాడని ఎద్దేవా చేశారు.. బీజేపీ నాయకుల లొల్లికి పొరపాటున యువత ఆగమైతే మళ్లీ తెలంగాణను, ఆంధ్రాను కలుపుతరు ఈ పుణ్యాత్ములు. అంత దారుణమైన మనషులు వీళ్లు. కేంద్రం సహకరించినా, సహకరించకపోయినా తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కేటీఆర్ అన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి కేటీఆర్.. రూ. కర్ణాటకలోని అప్పర్ భద్రకు జాతీయ హోదా ఇచ్చారు. కానీ తెలంగాణ ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వరు. మా పట్ల ఇంత కక్ష, వివక్ష ఎందుకు? తెలంగాణ ఈ దేశంలో భాగం కాదా? తెలంగాణ పుట్టుకనే ప్రశ్నించిన పార్టీకి ఈ రాష్ట్రంలో పుట్టగతులు ఉండాల్నా.. తరిమికొట్టాల్నా అనేది ఆలోచించాలని కోరుతున్నాను. తెలంగాణలో పుట్టిన బీజేపీ నాయకులకు ఏ రోగం వచ్చింది. ఎంతసేపు మోదీ భజన చేయడమేనా? మోదీని నిలదీసే ప్రయత్నం చేయరా? గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలోనే స్పష్టంగా చెప్పారు. ట్రైబల్ యూనివర్సిటీ పెట్టరు కానీ వాట్సాప్ యూనివర్సిటీని దివ్యంగా నడుపుతున్నారు. గిరిజనుల



120 కోట్ల వ్యయంతో నిర్మించే సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం సిద్దాపూర్ గ్రామంలో డబుల్ బెడ్రూం ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగించారు. టీఆర్ఎస్ పార్టీ రాజకీయాలు, కులమతాలకు అతీతంగా ప్రజలను ప్రజలుగా చూస్తుందని కేటీఆర్ అన్నారు. మతం ఏదైతేనేమి.. రక్తం ఒక్కటే కదా? బీజేపీ నాయకులు ముస్లింల మీద విషం చిమ్మడం పనిగా పెట్టుకున్నారు. తెల్లారిలేస్తే విషం నింపుడు, విద్వేష ప్రచారం చేస్తున్నారు. మనసు, శరీరం నిండా విషం తప్ప, విషయం లేదు. ఏడున్నరేండ్లలో మోదీ తెలంగాణకు ఏం ఇవ్వలేదు. 157 మెడికల్ కాలేజీలు మంజూరైతే.. తెలంగాణకు గుండు సున్నా. 87నవోదయ పాఠశాలలు మంజూరు చేస్తే.. తెలంగాణకు గుండు సున్నా. కొత్తగా 8 ఐఐఎంలు మంజూరైతే తెలంగాణకు గుండు సున్నా. 16 ఐసెర్‌లో ఇస్తే రాష్ట్రానికి ఒక్కటి కూడా ఇవ్వలేదు. ఇందుకేనా మా కార్లకు బీజేపీ కార్యకర్తలు అడ్డం వచ్చేది. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మెడికల్ కాలేజీలు, గురుకుల పాఠశాలలు మంజూరు చేశాం. ఆగమాగం అవొద్దు.. ఆలోచనతో ఉండండి. తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని బీజేపీ నాయకులకు కేటీఆర్ సవాల్ విసిరారు. ÷లంగాణ కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని కేటీఆర్ తెలిపారు. అలాంటి తెలంగాణ పుట్టుకను మోదీ ప్రశ్నిస్తున్నారు. అన్యాయంగా తలుపులు బంద్ పెట్టి తెలంగాణను ఇచ్చారని మోదీ అంటున్నారు. రిజర్వేషన్లను పెంచరు. వీటన్నింటిని ప్రశ్నిస్తే కేంద్రం నుంచి ఉలుకు పలుకు లేదు. యూపీకి, ఉత్తర భారత్‌కే మోదీ ప్రధాని మంత్రి. తెలంగాణకు ఒక్క పని కూడా చేయరు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సమైక్య రాష్ట్రం లో నిధుల కోసం నేతల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు మంత్రి కేటీఆర్. తెలంగాణలోనే అత్యదిక డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు బాన్సువాడలో నిర్మించారన్నారు. బాన్సువాడ మున్సిపాలిటీ కి రూ. 25 కోట్లు మంజూరు చేశామన్నారు. నిజాంసాగర్ నీటి కోసం ఒకప్పుడు అనేక పోరాటాలు ముష్టి యుద్దాలు జరిగాయన్నారు.కరెంటు, తాగు నీటి కోసం అనేక ఆందోళనలు జరిగాయన్నారు. తెలంగాణ అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమన్నారు. రైతుబంధు ఆలోచన ఏ నాయకునికి రాలేదన్నారు. బీజేపీ నేతలు యువకులు, విద్యార్థులను రెచ్చగొడుతున్నారన్నారు. తెలంగాణకు ఏం చేశారని తమ కార్లకు అడ్డుపడు తున్నారని ప్రశ్నించారు. తెలంగాణకు ఇచ్చిన ఒక్క హామీని ప్రధాని మోదీ నెరవేర్చలేదన్నారు. ఉపాధి హామీకి 25 శాతం నిధులు తగ్గించారన్నారు. జీవితాలు మార్చమంటే జీవిత భీమాను అమ్మేశారని విమర్శించారు. అవకాశం ఇస్తే తెలంగాణను మళ్ళీ ఆంధ్రలో కలిపేస్తారని ఆరోపించారు కేటీఆర్. బీజేపీకి ఓటేసి తప్పు చేశామన్నారు. తమ పాలనలో సర్కారు దవాఖానాలపై నమ్మకం పెరిగిందన్నారు. వృధాగా పారుతున్న గోదావరి జలాలను పంటల కోసం మల్లించామన్నారు. స్పీకర్ పోచారంతో పాటు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బాజిరెడ్డి, ఎంపి బిబి పాటిల్ పలువురు నేతలు పాల్గొన్నారు.

## పంజాబ్ సిఎం వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి

**పంజాబ్‌లోకి అనుమతించమన్న వ్యాఖ్యలు సరికాదని హితవు**

లక్నో,ఫిబ్రవరి16: ఉత్తరప్రదేశ్, బిహార్ సోదరులను పంజాబ్‌లో ప్రవేశించనివ్వొద్దని పంజాబ్ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత చరణ్ జిత్ సింగ్ చన్నీ పిలుపునివ్వడంపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేత చరణ్ జిత్ సింగ్ చన్నీ ఉత్తర ప్రదేశ్ ప్రజలను అవమానించారని, ఆ సమయంలో అక్కడే ఉన్న ఆ పార్టీ నేత ప్రియాంక గాంధీ వాద్రా నవ్వుతున్నారని, పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ ఉత్తర ప్రదేశ్ ప్రజలను పబ్లిక్ గూండాలని అన్నారని, అఖిలేశ్ యాదవ్ ఆమెకు పెద్ద పెద్ద పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలుకుతున్నారని మండిపడ్డారు. ఉత్తర ప్రదేశ్‌ను అవమానించే పనిని కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ చేపట్టాయా? అని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్ ప్రజలను గూండాలుగా పేర్కొనడాన్ని వీరంతా ఎలా సమర్థిస్తారని అనురాగ్ ఠాకూర్ ప్రశ్నించారు. ఉత్తర ప్రదేశ్ ప్రజలు అనేక రాష్ట్రాలు, దేశాలకు వెళ్తూ, తమ రాష్ట్రానికి మంచి పేరు తీసుకొస్తున్నారన్నారు. చన్నీ, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ వంటివారు ఆ మంచి పేరును చెడగొడుతున్నారని ఆరోపించారు. ఉత్తర ప్రదేశ్‌లో రెండో దశ పోలింగ్ దర్వాత సమాజ్‌వాదీ పార్టీ అయోమయంలో పడిందని అనురాగ్ ఎద్దేవా చేశారు. అఖిలేశ్ యాదవ్‌కు చెమటలు పడుతున్నాయన్నారు. మహిళా సభ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు గీత షాక్యపై దాడి జరిగిందన్నారు. ఎస్పీ సింగ్ బాఘెల్‌పై కర్హాల్ నియోజకవర్గంలో సమాజ్‌వాదీ పార్టీ గూండాలు దాడి చేశారన్నారు. ఈ గూండాలపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలన్నారు. మయిన్ పురి జిల్లాలోని కర్హాల్, ఇటావా తదితర నియోజకవర్గాల్లో పారామిలిటరీ దళాలను మోహరించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు అనురాగ్ ఠాకూర్ నేతృత్వంలో బీజేపీ నేతల బృందం ఈ సంఘటనలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. త్తర ప్రదేశ్, బిహార్ సోదరులను పంజాబ్‌లో ప్రవేశించనివ్వొద్దని పంజాబ్ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత చరణ్ జిత్ సింగ్ చన్నీ పిలుపునిచ్చారు. ఆయన ఈ వ్యాఖ్యలు చేసేటపుడు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా అక్కడే ఉన్నారు. ఆమె చిరునవ్వులు చిందించారు. యూపీ, బిహార్ రాష్ట్రాలకు చెందిన బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీల నేతలు ఎన్నికల ప్రచారం కోసం పంజాబ్ వెళ్తున్న నేపథ్యంలో చన్నీ ఈ వ్యాఖ్యలు చేశారు.

## రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ టీఆర్ఎస్

హైదరాబాద్,ఫిబ్రవరి16: ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల్ని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై టీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేసీఆర్‌ను విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. హైదరాబాద్ నగర వ్యాప్తంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ముషీరాబాద్‌లో టీఆర్ఎస్ నాయకులు.. రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను గాడిదపై ఊరేగించి దహనం చేశారు. బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. టీఆర్ఎస్ స్టేట్ సోషల్ మీడియా నేతృత్వంలో టీఆర్ఎస్ ఐటీ సెల్ ఆధ్వర్యంలో పిండ ప్రదానం చేశారు. రేవంత్ రెడ్డి చిత్రపటంతో వెళ్లి ఆయన పిండాలను మూసీ నదిలో కలిపి వారి నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ వై. సతీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వ్యతిరేకి, చంద్రబాబు పెంపుడు కుక్క, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అని అన్నారు. ఈ నెల 17న సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేదలకు సేవా కార్యక్రమాలు చేయమని, భావితరాలకు భరోసానిచ్చే మొక్కలు నాటే కార్యక్రమాలకు పిలుపునిచ్చారు.

# ప్రధాని మోడీపై ఇంత దిగజారుడు విమర్శలా

### కేసీఆర్ భాషను చూసి ఛీదరించుకుంటున్నారు

### హుజూరాబాద్ ఓటమితో దిక్కుతోచకుండా పోయింది

### పీకేను తెచ్చుకున్నా.. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు ఓటమే

### మీడియా సమావేశంలో మండిపడ్డ ఈటల రాజేందర్


### కేసీఆర్ తీరుతో ప్రజలు విసిగి పోయారన్న వివేక్

హైదరాబాద్,ఫిబ్రవరి16: ప్రధాని మోదీపై కేసీఆర్ పదజాలాన్ని ప్రజలు ఛీ కొడుతున్నారని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. తన పని అయిపోయిన కారణంగానే కేసీఆర్..ప్రశాంత్ కిషోర్ సహకారం తీసుకుంటున్నారని అన్నారు. సలహాదారులు కాదు.. చరిత్ర గతిని మార్చేది ప్రజలేనని కేసీఆర్ మర్చిపోయారని అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ మోకాళ్ళ మీద నడిచినా వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓడించడం ఖాయమన్నారు. తన కుతంత్రాలు.. కుట్రలు, పరిజ్ఞానం సరిపోనందునే కేసీఆర్ పీకే సాయం తీసుకుంటు న్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పాలనతో రాష్ట్రానికి అరిష్టమని తెలంగాణ ప్రజలు స్థిర నిర్ణయాని కొచ్చారని ఆయన అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు కేసీఆర్ బానిసలన్నారు. దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తేనే కేసీఆర్‌కు భవిష్యత్ ఉంటుందని స్పష్టం చేశారు.

క్యాబినెట్‌లో ఒక్కటే మంత్రి పదవి ఇచ్చి దళితులను కేసీఆర్ మోసం చేశారన్నారు. సగానికి పైగా జనాభా ఉన్న ఓబీసీలకు మూడు మంత్రి పదవులు అన్యాయమని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ మట్లాడే భాషే తెలంగాణ సంస్కృతి అని నమ్మించే ప్రయత్నం జరుగుతోందన్నారు. కేసీఆర్ గంటలతరబడి ప్రెస్ మీట్లకు కారణం హుజురాబాద్ ఓటమే అని అన్నారు. కాళేశ్వరం ద్వారా కేవలం 48 టీఎంసీలు మాత్రమే నీరిచ్చారన్నారు. నాయి బ్రాహ్మణులు, రజకులను సీఎం కేసీఆర్ నిలువునా మోసగించారని తెలిపారు. దళిత బస్తీల్లో కరెంటు కట్ చేస్తున్నారని.. జీరో డిపాజిట్ స్థానంలో డిపాజిట్ వసూలు చేయటం దుర్మార్గమని ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ టీఆర్ఎస్ నేతల మధ్య మాటలయుద్ధం కొనసాగుతూనే వుంది. బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సీఎం కేసీఆర్ పై మండిపడ్డారు. ప్రధానిని విమర్శించొద్దన్న కేసీఆర్ ఇప్పుడు అదే ప్రధాని పైన నీచాతినీచంగా మాట్లాడుతున్నారన్నారు. 1985 నుండి 2018 వరకు ఒక్కసారి ఓడిపోని వ్యక్తికి పీకే అవసరం ఎందుకు వచ్చిందన్నారు. ప్రజల నాడీ తెలియదా? తన కుట్రలు కుతంత్రాలు నడవడం లేదని.. పీకేను తెచ్చుకున్నారు. పీకే కన్నా మేధావులు తెలంగాణ ప్రజలు.దుబ్బాకలో బీజేపీ గెలిచింది, హుజూరాబాద్ లో బీజేపీ గెలిచింది మోటర్లకు మీటర్లు రాలేదు.. రేపు బీజేపీ గెలుస్తుంది మీటర్లు రావు. నాయి బ్రాహ్మణులకు, రజకులకు ఇచ్చే సబ్సిడీ ఎందుకు ఆగిపోతుంది? ఇంత చిల్లరనా? ఇన్ని అబద్దాలా? ముఖ్యమంత్రి గారూ అని ఎద్దేవా చేశారు. దళిత బస్తీల్లో కరెంట్ కట్ చేస్తున్నారు? బాధ్యులు ఎవరో సీఎం చెప్పాలి. డిపాజిట్స్ మళ్ళీ వసూలు చేస్తున్నారు. దరఖాస్తు చేసుకున్న నాయి బ్రాహ్మణులకు ,రజకులకు రాయితీ ఇవ్వాలి. రైతులకు 24 గంటలు కరెంట్ ఇవ్వడం లేదన్నారు. ధాన్యం విషయంలో కేసీఆర్ ఎలా అభాసు పాలయ్యారో? మీటర్లు, నాయి బ్రాహ్మణులు, రజకుల విషయంలో అభాసుపాలు కాక తప్పదన్నారు. డిస్కమ్ లు దివాళా తీశాయి? ప్రభాకర్ రావు తట్టుకోలేక పారిపోయారు. అన్ని విషయాలు ప్రజలకి అర్థం అవుతున్నాయనే సీఎం కెసిఆర్ ఎదురు దాడి మొదలు పెట్టారు. కేసీఆర్ గురువింద గింజ. పీకే గికేలు తెలంగాణలో పనిచేయవు. మోడీ తో కేసీఆర్‌కి పోలికనా? ప్రజల ప్రేమను, ప్రజల్లో స్వేచ్ఛగా తిరిగే సత్తాను కేసీఆర్ కోల్పోయారు. మంత్రులని ,ఎమ్మెల్యే లను జీవశ్చవాల్లా మార్చాడని ఈటల రాజేందర్ విమర్శించారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి అయ్యాక కేసీఆర్ ప్రజలను మర్చిపోయారని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకటస్వామి విమర్శించారు. ప్రధాని మోదీకి సీఎం కేసీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ శవయాత్రలకు కేసీఆర్ ఫ్రస్టేషనే కారణమన్నారు. సింగరేణి ప్రైవేటీకరణ, మోటార్లకు మీటర్లపై కేసీఆర్ అవాస్తవాలను ఖండిస్తున్నానన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని రీఓపెన్ చేస్తానని కేసీఆర్ మాట తప్పాడు. వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతోనే కేసీఆర్ పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు. ఆంధ్ర కాంట్రాక్టర్లకు సీఎం కేసీఆర్ ఊడిగం చేస్తున్నాడు. కేసీఆర్ తీరుతో తెలంగాణ రైతులు తీవ్రంగా నష్టపోయారు. టీఆర్ఎస్ ప్రభుత్వ దోపిడీతో రాష్ట్రం అప్పుల పాలైంది. అవినీతి, కేసీఆర్ కుటుంబ పాలనపై ప్రజలు విసిగిపోయారని పేర్కొన్నారు..

## యుద్ధమేఘాలు తొలగిపోలేదు

**ఉక్రెయిన్ తో దౌత్య చర్చలకు ముందుంటాం**
**నిర్ణయాత్మక చర్యలు తీసుకొనేందుకు అమెరికా సిద్ధం**
**రష్యా దాడి చేసే అవకాశం వుంది**
**ప్రాణనష్టం భారీగా సంభవించవచ్చు**
**ఉక్రెయిన్ సరిహద్దుల్లో 1.50 లక్షల రష్యా దళాలు**
**అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ వివరణ**



వైట్‌హౌస్,ఫిబ్రవరి15: ఉక్రెయిన్‌పై పొంచి ఉన్న యుద్ధమేఘాలు పూర్తిగా తొలగి పోలేదని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ పేర్కొన్నారు. రష్యా దాడి చేయడానికి ఇంకా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అదే జరిగితే ప్రాణనష్టం భారీగా ఉంటుందని పేర్కొన్నారు. అటువంటి సమయంలో నిర్ణయాత్మక చర్యలు తీసుకొనేందుకు అమెరికా సిద్ధంగా ఉందని తెలిపారు. రష్యా దాదాపు 1.50 లక్షల దళాలను ఉక్రెయిన్ సరిహద్దుల్లో మోహరించిందని ఆయన తెలిపారు. రష్యా చెబుతున్న బలగాల విరమణ ధ్రువీకరించలేదని ఆయన గుర్తు చేశారు. "రష్యా బలగాల ఉపసంహరణ మంచిదే. కానీ, మేం దానిని పరిశీలించలేదు. రష్యా దళాలు వాటి స్థావరాలకు తిరిగి వెళ్తున్న విషయాన్ని మేము తనిఖీ చేయలేదు. మా విశ్లేషకులు చెబుతున్నదాని ప్రకారం ఇప్పటికీ రష్యా దళాలు చాలా వరకూ ప్రమాదకరమైన పొజిషన్లలోనే ఉన్నాయి" అని పేర్కొన్నారు. అయినా రష్యా కోరినట్లు దౌత్య చర్చలు కొనసాగించేందుకు అంగీకరిస్తున్నట్లు వెల్లడించారు. జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్‌తో చర్చలు ముగిసిన అనంతరం పుతిన్ ప్రసంగించారు. భద్రత విషయమై మాస్కో భయాలను సీరియస్‌గా తీసుకోవాలని పేర్కొన్న కొన్ని గంటల్లోనే బైడెన్ ప్రకటన వెలువడింది. నవంబర్ నుంచి ఐరోపా ఖండంలో ఉద్రిక్తతలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో పుతిన్ పలు సందర్భాల్లో మాట్లాడుతూ ఐరోపాలో మరో యుద్ధాన్ని తాము కోరుకోవడం లేదని వివరణ కూడా ఇచ్చారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలపై ఈసీ సీరియస్

**అభ్యంతరకర వ్యాఖ్యలపై నోటీసులు**
**24గంటల్లో సమాధానం చెప్పాలని ఆదేశం**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి16: హైదరాబాద్ నగరంలోని గోషామహల్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం నోటీస్ జారీ చేసింది. ఉత్తరప్రదేశ్ ఓటర్లను బెదిరించారని నోటీస్ ఇచ్చింది. 24 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. యూపీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం వీడియో విడుదల చేశారు. ఉత్తరప్రదేశ్‌లో ఏడు విడుతల్లో ఎన్నికల జరుగుతుండగా.. ఇప్పటికే రెండు విడుతల పోలింగ్ పూర్తయ్యింది. పలు ప్రాంతాల్లో అత్యధికంగా ఓటింగ్ నమోదైంది. ఇక్కడ బీజేపీకి వ్యతిరేకంగా ఓట్లు పడ్డాయని తెలుస్తుంది. ఈ క్రమంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ 'యూపీలో బీజేపీకి, యోగికి ఓటు వేయనివారిని గుర్తించి, వాళ్ల ఇళ్లపైకి బుల్డోజర్లు పంపిస్తామంటూ' హెచ్చరించారు. యోగి అధికారంలోకి రాకపోతే మీరంతా యూపీని వదిలి పారిపోవాలి' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

'ఇప్పటికే రెండు విడతల పోలింగ్ ముగిసిందని.. మూడో విడత పోలింగ్‌లో కచ్చితంగా హిందువులంతా ఏకమై యోగి ఆదిత్యనాథ్‌కు ఓటు వేయాలని, 'ఎన్నికల్లో యోగికి ఓటు వేయనివారంతా ద్రోహులే అని అన్నారు. వారికి ఉత్తర ప్రదేశ్‌లో స్థానం లేదు'.. యోగికి ఓటు వేయని వారిని తరిమి తరిమి కొడతాం' అంటూ హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు పలు జాతీయ చానెళ్లలో ప్రసారం కాగా.. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం రాజాసింగ్‌కు నోటీసులు జారీ చేసింది. హిందువులందరూ ఏకం కావాలి.. హిందువు లంతా యోగి ఆదిత్యనాథ్‌కు ఓటు వేయాల్సిందేనని పిలుపునిచ్చిన ఆయన.. ఎన్నికల్లో యోగి ఆదిత్యానాథ్‌కు ఓటు వేయనివారంతా ద్రోహులు అని.. వారికి ఉత్తర ప్రదేశ్‌లో స్థానం లేదని పేర్కొన్నారు.. రాజా సింగ్ వ్యాఖ్యలపై సీరియస్ అయ్యింది కేంద్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీచేసింది. ఫిబ్రవరి 20, 23, 27, మార్చి 3, 7 తేదీల్లో ఉత్తర ప్రదేశ్‌లో మిగిలిన దశల్లో పోలింగ్ జరగనుంది.. ఈ నేపథ్యంలో రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి.

### అర్బన్ ఫారెస్ట్ పార్కులను

# అభివృద్ధి చేయాలి

### పచ్చదనం వెల్లివిరిసేలా పర్యవేక్షించాలి

### అధికారులతో సమీక్షించిన శాంతికుమారి

హైదరాబాద్,ఫిబ్రవరి16: రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి చేస్తున్న అర్బన్ ఫారెస్ట్ పార్కులను ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలకు అనుగుణంగా చిక్కటి పచ్చదనం, అందమైన ప్రకృతితో వెల్లివిరియాలని అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. హైదరాబాద్ పరిసరాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 179 పట్టణ ప్రాంత అటవీ పార్కులను తెలంగాణకు హరితహారం' ద్వారా అటవీ శాఖ అభివృద్ధి చేస్తోంది. వీటి పురోగతిపై అటవీశాఖతో పాటు మున్సిపల్, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, ఫారెస్ట్ కార్పొరేషన్, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో శాంతికుమారి అరణ్య భవన్‌లో సమీక్షించారు. 1.77లక్షల ఎకరాల్లో మొత్తం 179 హరిత వనాల అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. వీటిల్లో రెండు కోట్ల మొక్కలను నాటాలని గతంలో నిర్ణయించారు. అన్ని హరిత వనాల్లో ఖాళీ ప్రదేశాల్లో టాల్ ఎ÷-÷-లాంట్స్ నాటడం ద్వారా చిక్కదనంతో కూడిన పచ్చదనం పెరిగేలా, జీవ వైవిధ్యం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. శాఖల వారీగా వివిధ ప్రాంతాల్లో చేపట్టిన పార్కుల పురోగతిపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ సమీక్షించారు. రెండు కోట్ల లక్ష్యంలో ఇప్పటిదాకా 60 లక్షల మొక్కలు నాటడం పూర్తయినట్లు అధికారులు తెలిపారు. మిగతా కోటీ నలభై లక్షల మొక్కలను వచ్చే నవంబర్ కల్లా వందశాతం నాటాలని శాంతికుమారి ఆదేశించారు.ఇప్పటికే అభివృద్ధి చేసిన అటవీ పార్కులపై వివిధ వర్గాల నుంచి మంచి ప్రశంసలు వస్తున్నాయని, అదే స్ఫూర్తితో మిగతా పార్కుల పనులను పూర్తి చేయాలని కోరారు. ఆరోగ్యం, అహ్లాదం కోసం పార్కులకు వచ్చే వారికి కనీస సౌకర్యాలతో పాటు, పర్యావరణం, అడవుల పునరుద్దరణపై అవగాహన పెరిగేలా ఆయా అటవీపార్కులను తీర్చిదిద్దాలని అన్నారు. హరితవనాలు అభివృద్ధి చేస్తున్న ప్రాంతాల్లో అటవీ సరిహద్దుల గుర్తింపు, తక్షణ వివాదాల పరిష్కారం చేపట్టాలని సూచించారు. వివాదాల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల సహకారం తీసుకోవాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్. శోభ, పీసీసీఎఫ్ (సోషల్ ఫారెస్ట్రీ) ఆర్ ఎం డోబ్రియల్, పురపాలక శాఖ కమిషనర్ డాక్టర్ సత్యనారాయణ, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ వీసీ అండ్ ఎండి చంద్రశేఖర రెడ్డి, హెచ్ఎండీఏ (అర్బన్ ఫారెస్ట్రీ) డైరెక్టర్ ప్రభాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



కొడిమ్యాల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయం వద్ద నూతన బోరును ప్రారంభించిన సర్పంచ్ ఏలేటి మమత నరసింహారెడ్డి

## వరంగల్ కమిషనరేట్ ముందు ధర్నా

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** అస్సాం సీఎంపైన క్రిమినల్ కేసులు నమోదు చేయనందుకు నిరసనగా టీపీసీసీ ఆదేశాల మేరకు, కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్, హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బొమ్మ శ్రీరాం చక్రవర్తి ఆదేశాల మేరకు హన్మకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్



ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండలం అధ్యక్షులు ఉసకోయిల ప్రకాష్, తాళ్లపల్లి సదానందం, నేతులు మోహన్, (గొల్లపల్లి గ్రామం శాఖ అధ్యక్షుడు), వలి, మహేష్, ఉట్కూరు రాంచందర్, ఒల్లాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

**వేములవాడ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** వేములవాడ నియోజకవర్గంలోని కోనరావుపేట్ మండలం నిమ్మపెల్లి గ్రామానికి చెందిన అల్లెపు లక్ష్మీ అనే ఒంటరి మహిళకు నా కలం అక్షర సత్యం ఫేసుబుక్ సోషల్ మీడియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో



మన్నెగూడెం గ్రామానికి చెందిన కటుకం ప్రసాద్ సుమ గార్ల పెళ్ళిరోజు సందర్భంగా బుధవారం రోజున 25 కిలోల బియ్యం మరియు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను నిమ్మపెల్లి గ్రామ సర్పంచ్ కదిరే శ్రీనివాస్, వట్టిమల్ల గ్రామ సర్పంచ్ కొమ్ము స్వప్న- దేవరాజ్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భముగా నా కలం అక్షర సత్యం టీం సభ్యుడు ఒడ్డెపల్లి రాజేంధర్ మాట్లాడుతూ.... నిరుపేద కుటుంబానికి చెందిన ఒంటరి మహిళ కావడంతో నిత్యవసర సరుకులు అందించామని, పుట్టినరోజులు, పెళ్లి రోజులు జరుపుకుంటున్న వారి సహాయంతో నిరుపేద కుటుంబాలకు సహాయం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నా కలం అక్షర సత్యం టీం సభ్యుడు ఒడ్డెపల్లి రాజేందర్, గ్రామ వార్డు మెంబర్ పూజం లత రాజయ్య, యెనుగందుల స్నేహ లవన్ కుమర్, కొమ్ము నర్సయ్య, జెట్టి మహేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కేసీఆర్ జన్మదినం, రక్తదానం

**కొడిమ్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపు మేరకు చొప్పదండి



ఎమ్మెల్యే రవిశంకర్ ఆధ్వర్యంలో గంగాధర మండలం కురిక్యాల గ్రామం శుభమస్తు ఫంక్షన్ హాల్ మెగా రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల సింగిల్విండో చైర్మన్ మేనేని రాజ నర్సింగరావు సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ సూచనల మేరకు 50 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు రక్త దానం చేయడం జరిగింది.

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బన్సీలాల్ పేట డివిజన్ జబ్బర్ కాంప్లెక్స్ వద్ద టీ ఆర్ ఎస్ మాజీ ప్రెసిడెంట్ కుర్మ లక్ష్మీపతి ఆధ్వర్యంలో నాయకులు దగ్ధం చేశారు. ఈసందర్భంగా రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అబ్బాస్, ఫాహిమ్, ప్రేమ్ కుమార్, కుశాల్, నాగభూషణం, కమలకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి, మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

**మల్లాపూర్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో గ్రామసభ సంధర్భంగా సర్పంచ్ వనతడుపుల నాగరాజు అధ్యక్షతన ప్రజలకు మెట్ పల్లి ఎక్సైజ్ సిఐ మరియు మల్లాపూర్



ఎస్.ఐ. నవీన్ కుమార్ "గంజాయి వద్దు, ఆరోగ్యం ముద్దు" అనే అంశంపై అవగాహనా కల్పించారు. ఈ సంధర్భంగా సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ పచ్చని పంటలకు చీడ పీడలు అశించినట్టుగా యువతలో గంజాయి అనే మత్తు పదార్ధం ఆశించి వారి జీవితాలను నాశనం చేస్తుందని, ఈ దురలవాట్లను మన పరిసరాలకు రానీయకుండా అడ్డుకోవడం మనంధరి గురుతర బాధ్యతని, ఇందుకు గ్రామప్రజలంతా సహకరించాలని కోరారు. ఎక్సైజ్ సిఐ రాధ మాట్లాడుతూ.... గంజాయి యువతను పెడదారిన పట్టిస్తుందని, విలువైన భవిష్యత్తుకు అవరోధంగా మారిందని, గ్రామ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా తమకుగాని మండల పోలీసు శాఖవారికి గాని సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఎస్ ఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ గంజాయిని పారద్రోలడానికి ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేసారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం గాని అతివేగంతో ప్రయాణించడంగాని, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం గాని చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తదనంతరం గ్రామస్తులందరి చేత గంజాయిని అరికట్టడంలో కంకణబద్దులమై పని చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎక్సైజ్ సిఐకి మరియు మల్లాపూర్ ఎస్ఐకి గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ వనతడుపుల నాగరాజు, ఉపసర్పంచ్ సామరవీంధర్, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లింగన్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రక్త దానానికి భారీగా తరలి వచ్చిన యువకులు

**స్టేషన్ ఘణపూర్ పిబ్రవరి 16 (ప్రజామంటలు):** మూడురోజుల కేసీఆర్ పుట్టినరోజు వేడుకలలో భాగంగా నేడు మెగా రక్తదాన శిబిరాన్ని స్టేషన్ ఘణపూర్ ఎమ్మెల్యే తో మరియు జనగామ జిల్లా అధ్యక్షులు, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి ప్రారంభించారు. స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గ కేంద్రాలోని ప్రభుత్వ హాస్పిటల్ లో మండల



అధ్యక్షులు మాచర్ల గణేష్ గారు ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, యువకులు భారీగా తరలి వచ్చి రక్త దానం చేశారు. ఈ సందర్బంగా రక్తదానం చేసిన దాతలకు ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే రాజయ్య, జెడ్పీ చైర్మన్ %ం% జిల్లా అధ్యక్షులు పాగల సంపత్ రెడ్డి కాశి కలిసి ఇ ప్రశంసాపత్రాలను దాతలకు అందజేశారు. అనంతరం జెడ్పీ చైర్మన్ %ం% జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ..... రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానంపై అవగాహన పెంచుకొని ప్రజలు స్వచ్ఛందంగా రక్త దాతలుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు కనీసం జీవితం లో ఒక్కసారి ఐనా రక్త దానం చేయాలని, రక్తదానం చేస్తే ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. కొందరికి రక్తం ఇవ్వడం వల్ల ఆరోగ్య పరమైన సమస్యలు ఏర్పడతాయనే అపోహలు ఉంటాయని, రక్తం ఇవ్వడం వల్ల ఎటువంటి ఆరోగ్య పరమైన సమస్యలు ఉండవని స్పష్టం చేశారు. శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉండడానికి ఆస్కారం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ ఏరియా హాస్పిటల్ సూపరెండెంట్ సుగుణకర్ రాజు స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌పై కేసులు నమోదు చేయాలి

**జనగామ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** భారత రాజ్యాంగాన్ని దళిత సమాజాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేసిన సిఎం. కెసిఆర్ పైన రాజద్రోహం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి,చీటింగ్ కేసులు నమోదు చేయాలని ఎం.ఎస్.పి, ఎం.ఆర్.పి.ఎస్ జనగామ జిల్లా కో అర్డినేటర్ ఇనుముల నర్సయ్య మాదిగ జనగామ పోలీస్ స్టేషన్ లో బుధవారం



ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడి ఆ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కొత్త రాజ్యాంగం కావాలంటూ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా వాఖ్యాలు చేసి అవమానించడం దానికి ఇప్పటికి కట్టుబడే ఉన్నానని హైదరాబాద్ ప్రగతి భవన్ విలేకరుల సమావేశం సాక్షిగా ప్రసంగించడం, రాజ్యాంగంతో దళితులకు, దళిత సంఘాలకేం సంబంధం, వారికి ఏం హక్కుందే అంటూ మా ఆత్మభిమానాన్ని, ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా అవహేళన చేస్తూ కించపరిచేలా మాట్లాడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు నుండే తెలంగాణ ఏర్పడితే దళితుడే తొలి ముఖ్యమంత్రి అంటూ 1200 సార్లు నమ్మించి దళిత సమాజాన్ని పూర్తిగా మోసం చేయడమే కాకుండా ఏడేండ్ల తన పాలనలో దళిత వర్గాలను వివక్షకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మా అభ్యున్నతి, అభివృద్ధికి ఉపయోగించాల్సిన ఎస్.సి. ఎస్.టి. సబ్ ప్లాన్ నిధులు వేల కోట్ల రూపాయలను కేటాయించకుండా చట్టవిరుద్ధంగా వాటిని దారి మళ్లించి అభివృద్ధికి విఘాతం కల్గించారని వివరించారు. కొత్త రాజ్యాంగాన్ని రచించాలంటూ అవమానించినందుకు రాజ్య ద్రోహం కేసును, రాజ్యాంగంతో దళిత సంఘాలకేం సంబంధం, రాజ్యాంగంపై మాకు హక్కు లేదనట్టుగా అవమానించేలా అవహేళన చేస్తూ మాట్లాడినందుకు కెసిఆర్ పై ఎస్.సి, ఎస్. టి, అట్రాసిటీ చట్టం కింద కేసును, కేటాయించాల్సిన సబ్ ప్లాన్ నిధులను చట్ట విరుద్ధంగా దారిమళ్లించి అభివృద్ధికి విఘాతం కల్గించి నందుకు నిధుల దుర్వినియోగం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయగలరని ఫిర్యాదులో కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జంగ రాఘవరెడ్డి, ఎం.ఎస్.పి, ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా నేతలు గుర్రం శ్యామసన్ మాదిగ, నిర్మాల భాస్కర్ మాదిగ, గువ్వల రవి మాదిగ,మండల నాయకులు మిద్దెపాక ఎల్లయ్య, జిల్లా నరేష్ మాదిగ, ఎం.ఎస్.ఎఫ్ జిల్లా నాయకులు ఇనుముల అనిల్, పాలమాకుల శ్రావణ్ కుమార్, ఆత్మకురి భానుచందర్, బొట్ల దాసు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులను మా నిధులే అని చెప్పుకోవడం సిగ్గుచేటు

**చిగురుమామిడి ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** పాత ఇందుర్తి నియోజకవర్గంలోని ఇందుర్తి-హుస్నాబాద్, ఇందుర్తి-సుందరగిరి గ్రామాలకు సిఆర్ఐఎఫ్ నిధుల ద్వారా డబుల్ రోడ్లు నిర్మాణానికి 39 కోట్ల రూపాయలు





మంజూరు చేయించిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కి చిగురుమామిడి మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు ఇందుర్తి-గాగిరెడ్డిపల్లె ఎంపీటీసీ కోమటిరెడ్డి చంద్రకళ ఆద్వర్యంలో గౌరవ భారత ప్రధాని నరేంద్రమోదీ కి, నితిన్ గడ్కారీ మరియు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బండి సంజయ్ కుమార్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... గత కొన్ని దశాబ్దాలుగా చిగురు మామిడి మండలంలోని అనేక రోడ్లు వేయవలసి ఉంది ముక్యంగా ఇందుర్తి-హుస్నాబాద్ మరియు ఇందుర్తి-సుందరగిరి రహదారి సరిగ్గలేక గ్రామల ప్రజలు పడుతున్న ఇబ్బందులు గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ గారి దృష్టికి తీసుకువెళ్లడంతో తప్పకుండా మీరు కోరిన రోడ్లు మంజూరు చేస్తా అని మాట ఇచ్చి మొదటి విడతగా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇప్పుడు పై గ్రామాలకు 39 కోట్ల నిధులు ఇచ్చి రోడ్లు మంజూరు చేస్తే ఇట్టి నిధులు మా రాష్ట్ర ప్రభుత్వమే నిధులు మంజూరు చేసింది అని ఇక్కడి టిఆర్ఎస్ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. పై రోడ్లను పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ చొరవతో మంజూరు చేయించిన ఇందుర్తి-గాగిరెడ్డిపల్లి ఎంపీటీసీ శ్రీ కోమటిరెడ్డి చంద్రకళ-రాంగోపాల్ రెడ్డిని బూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దుద్దేల లక్ష్మీ నారాయణ, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పైడిపెల్లి శ్రీనివాస్, దళిత మోర్చా జిల్లా కార్యదర్శి జెల్ల శ్రీనివాస్, బీజేపీ మండల అధికార ప్రతినిధి గునుకుల మధుసూదన్ రెడ్డి, బీజేపీ మండల కార్యదర్శిలు సింగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, గునుకులపల్లి ఉపసర్పంచ్ కూన పోచయ్య, బుతు అధ్యక్షులు బొమ్మగోని మధు, ముంజ చెంద్రయ్య, బీజేపీ నాయకులు బొమ్మగోని రాజశేఖర్, సూదగోని మధు, సింగిరెడ్డి మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజి రెడ్డి, బాల్ రెడ్డి, స్వామి రెడ్డి, అంజి రెడ్డి, లింగా రెడ్డి, దొంతరవేని కుమార్, మంద భూమయ్య, మంద ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## సిఎం సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

**జగిత్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లాలో త్వరలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పర్యటన సందర్భంగా సభ ఏర్పాట్ల కోసం తెరాస పార్టీ కార్యాలయం సమీపంలో గల సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ జి. రవి, ఎస్పీ సింధు శర్మ. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాధురి, డిఎస్పి ప్రకాష్, మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి, మున్సిపల్ డిఈ రాజేశ్వర్ మరియు అధికారులు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** మండలంలో టీఆర్ఎస్ కార్యకర్తలు మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు, ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆదేశానుసారం మండలంలో పలువురు కార్యకర్తలు రక్తదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా విశ్వనాథ



కాలనీ గ్రామ సర్పంచ్ అనిత భర్త రమేష్ రక్తదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. తాను ఈ కార్యక్రమంలో భాగస్వామిని ఐనందుకు గర్వపడుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వంగ రవి, తెరాస మండల అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి, నాయకులు జక్కుల రమేష్, నవాబ్ పాషా, ఎర్రోజు వినయ్ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ, బీట్ బజార్‌లో 2 ఎకరాలలో ఏర్పాటు చేయనున్న సమీకృత మార్కెట్ ను జిల్లా కలెక్టర్ జి. రవి తో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. వెంట ఉన్న ఏఎంసి చైర్మెన్ దామోదర్ రావు, ఆర్డిఓ మాధురి, స్థానిక కౌన్సిలర్ సమిండ్ల వాణి శ్రీనివాస్, పాక్స్ చైర్మెన్ మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు

## జన్నారం కాంగ్రెస్ నాయకుల అరెస్టు

**జన్నారం ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** ఉద్యోగ నోటిఫికేషన్ లు విడుదల చేయాలని కమీషనరేట్ లు ముట్టడి కొరకు టీపిసిసి ఇచ్చిన పిలుపు దృష్ట్యా ముందస్తుగా జన్నారం మండల కాంగ్రెస్ నాయకుల అరెస్ట్. అక్రమంగ అరెస్ట్ చేసి నిర్బంధించినంత మాత్రాన ఉద్యమం ఆగదు. ఉద్యోగనోటిఫికేషన్లు విడుదల చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించేంత వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదు. అరెస్ట్ అయినవారు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి బోర్లకుంటప్రభు దాస్, సయ్యద్ ఫసీ



ఉల్ల, జిల్లా ప్రధాన కార్యదర్శులు జి మోహన్ రెడ్డి, ముత్యం రాజన్న, పట్టణాధ్యక్షుడు దుమాల రమేష్ అధికార ప్రతినిధి అల్లం వెంకట రాజం, ఎంపీటీసీ కర్ణాకర్ మండల ప్రచార కార్యదర్శి ఎండి అజహర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మామిడిపల్లి ఇంద్రయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, లక్ష్మణ్, రాజారావు తదితరులు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ శోభయాత్రను విజయవంతం చేయండి

**జగిత్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** ఈ నెల 19న జరిగే చత్రపతి యువసేన ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం శ్రీ మదేలేశ్వర స్వామి ఆలయంలో లో చత్రపతి శివాజీ 19 జయంతి కార్యక్రమం కరపత్రాన్ని ఆవిష్కరించిన చత్రపతి యువసేన సభ్యులు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ....అఖండ హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన మహా పోరాట యోధుడు, హిందూ ధర్మ సంరక్షకుడు అయిన ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతిని ఛత్రపతి యువసేన, కటికెవాడ, జగిత్యాల వారి ఆధ్వర్యములో "హిందూ యువశక్తి చత్రపతి శివాజీ శోభాయాత్ర ఈ నెల 19 శనివారము సా. 4-30 ని.లకు స్థానిక శ్రీ మడేళేశ్వర స్వామి దేవాలయం నుండి, మంచినీళ్ల బావి మొదలుకొని కటికెవాడ, తీన్ ఖని చౌరస్తా, లడ్డు ఖాజా చౌరస్తా, టవర్ సర్కిల్, మార్కెట్, తహసీల్ చౌరస్తా, పాత బస్టాండ్ మీదుగా కాలేజిగ్రౌండ్ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేయగలని కోరారు. ఈ కార్యక్రమంలో యాంకర్ సుధాకర్, లింగంపేట శ్రీనివాస్, కిషోర్ సింగ్, లింగేశ్వర్, మహేందర్ సుమన్, గణేష్, భుమన్న, అజయ్ ఛత్రపతి యువసేన, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర సమరయోధుడికి నివాళులు అర్పించిన మైనార్టీ నాయకులు

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు, తెరాస సీనియర్ నాయకులు మండల సురేందర్ తండ్రి ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు మండల లచ్చయ్య ఇటీవల మరణించారు.

బుధవారం మైనార్టీ నాయకులు కొత్తపల్లి గ్రామంలో వారిని కలిసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి, కో అప్షన్ సభ్యులు సయ్యద్ ఖాజా శరీఫోద్దీన్ మరియు రత్నగిరి ఎంపీటీసీ మహబూబ్ అలీ, సాదిక్ పాషా, షౌకత్, మాడుగుల భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## టీఆర్ఎస్ నాయకుల రక్తదాన శిభిరం ఉచిత వైద్య శిభిరం-మందుల పంపిణీ

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బుధవారం బన్సీలాల్ పేట డివిజన్ కార్పొరేటర్ కుర్మ హేమలత లక్ష్మీపతి ఆధ్వర్యంలో రక్తదాన శిభిరంతో పాటు ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. స్థానిక జీహెచ్ఎమ్సీ మల్టీపర్పస్ హాల్లో జరిగిన రక్తదాన శిభిరంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బ్లడ్ డోనేట్ చేశారు. అలాగే శ్రీవికేర్ ఆసుపత్రి వైద్యులు ఉచిత వైద్య శిభిరంలో స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా అందచేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు రాజేందర్, నాగభూషణం, అబ్బాస్, ఫాహిమ్, కమలాకుమార్, ప్రేమ్ కుమార్, ముక్రం, రజక్, కుశాల్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో పల్లకి సేవ, అన్నదానం


**కొడిమ్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని పూజలు, సత్యనారా



యణ వ్రతం, పల్లకి సేవ నిర్వహించి అనంతరం 500 మందికి అన్నదానం నిర్వహించారు. వడ్లకొండ దేవరాజం, కళావతి కూతురు- అల్లుడు వాసం రవి కాంత్, నీరజ అన్నదానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల సాయి బాబా ఆలయ కమిటీ అధ్యక్షులు అంకం జనార్ధన్, ప్రచార కార్యదర్శి ఏనుగు ఆదిరెడ్డి, సభ్యులు ఎల్లం పరమేష్ ,చిట్యాలపెల్లి కళ్యాణ్, పూజారి నాగరాజు శ్రీనివాస్, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి 37వ కల్యాణ మహోత్సవం

**కథలాపూర్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** మండలంలోని తండ్రియాల్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి 37వ కల్యాణ మహోత్సవంలో వేములవాడ శాసనసభ్యులు



చెన్నమనేని రమేష్ బాబుతో కలిసి పాల్గొన్న జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ హరిచరన్ రావు, జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ రేవతి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రావు, వైస్ ఎంపీపీ కిరణ్ రావు, మండల పార్టీ అధ్యక్షులు స్థానిక సర్పంచ్ గంగ ప్రసాద్ ఎంపీడీఓ నవీన్,టీ ఆర్ ఎస్ నా యకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రక్త దాన శిబిరంలో పాల్గొన్న జెడ్పీ చైర్ పర్సన్, ఎమ్మెల్యే

**కథలాపూర్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** తెలంగాణ ముఖ్యమంత్రి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలలో భాగంగా కథల పూర్ పిహెచ్సిలో రక్తదాన శిబిరంలో వేములవాడ ఎమ్మెల్యే చెన్నామనేని రమేష్ బాబు తో కలిసి పాల్గొన్న జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేశ్. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ రేవతి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రావు,




కో ఆప్షన్ సభ్యులు ఎండి. రఫీ, ఎంపీటీసీ గసికంటి లత వేణు, సర్పంచులు ప్రతాప్ రెడ్డి పిడుగు లావణ్య తిరుపతి, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు మార్కెట్ కమిటీ డైరెక్టర్, గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## మినీ మేడారం జాతర

**చిల్పూర్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో లింగంపల్లి శ్రీ సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర ఆగు ఎండోమెంట్ ఆఫీసర్ శేషు భారతి మాట్లాడుతూ.... జాతర కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు సమకూర్చడం జరిగింది అని తెలిపారు అలాగే అమ్మవార్లకు ఘటం కుండలు, లక్ష్మీదేవికి పటువలు తీసుకొచ్చినారు. భక్తులతో కిటకిటలడితున్న జాతర వేడుకలలో గ్రామ సర్పంచ్ రవీందర్, చైర్మన్ శ్రీనివాస్ మరియు డైరెక్టర్లు రజిత, ప్రవీణ్, భక్తులు పాల్గొన్నారు.



అంబారిపేట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర కల్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. వారి వెంట ఉన్న ఉపసర్పంచ్ నారాయణ, నాయకులు అల్లాల ఆనంద్ రావ్, వొద్ది రామ్మోహన్



# ఫీజుల కోసం విద్యార్థులను శిక్షిస్తున్నారు

**జనగామ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని కొన్ని ప్రయివేటు స్కూళ్ళు ఫీజుల కోసం విద్యార్థులపై తీవ్రమైన వత్తిడి చేస్తూ, అవమానకరమైన శిక్షలు విధిస్తున్నారని వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని



పరీక్షలు రాయనివ్వక పోవడం, తరగతి గది బయట నిల్చోపెట్టడం, తరగతిలో నేలపై కుర్చోపెట్టడం, అవ మానకరంగా మాట్లాడటం ఇలా అనేక రకాలుగా విద్యా ర్థులపై తీవ్రమైన ఆర్థిక, మానసిక వత్తిడి తెస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు రక్షణగా ఎన్నో చట్టాలు తెస్తున్నా, జనగామ ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులకు రక్షణ లేకుండా పోయింది. కావున ఇటువంటి పాఠశాలలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జనగామ టిజివిపి అధ్వర్యంలో జిల్లా డి.ఇ.ఒ. కు బుధవారం పిర్యాదు చేసారు. పరీక్షలు రాయనివ్వకపోగా తరగతి గది బయట నిల్చోపెట్టడం, అలాగే గదిలో నేలపై కుర్చోపెట్టడం, అవమానకరంగా మాట్లాడటం అనేక రకాలుగా విద్యార్థులను తీవ్రమైన ఆర్థిక, మానసిక వత్తిడి తెస్తున్నారని, కేంద్ర,, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు రక్షణగా ఎన్నో చట్టాలు తెస్తున్నా, జనగామ ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందని, ఈ పాఠశాలలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంగళంపల్లి రాజు, టిజివిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్, జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తీక్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు అభి గౌడ్, టిజివిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ కౌశిక్, యువ తెలంగాణ సుభాష్, గుంటి సాయి పాల్గొన్నారు.

# పండుగగా ముఖ్యమంత్రి కేసీఆర్ బర్త్ డే వేడుకలు

### మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు జరుగుతున్నాయని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం మారేడ్ పల్లి లోని మల్టీపర్పస్ పంక్షన్ హాల్ టీ ఎస్ ఎమ్ ఎస్ ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో పోరాడి రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధిలో ఎంతో ముందుకు తీసుకెళ్తున్న మహానేత కేసీఆర్ అని అన్నారు. టీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఎంతో గొప్పగా నిర్వహిస్తు న్నారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి రోజు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారని, రెండో రోజు



రక్తదాన శిబిరాలు కూడా పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ శిబిరాల ద్వారా సేక రించిన రక్తం ఎంతో మంది తలసేమియా బాధితులను, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు అందించడం జరుగుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో టీఎస్ఎమ్ ఎస్ఐడీఎస్ చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్, కార్పొరేటర్ కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్ లు ఆకుల రూప, అత్తిలి అరుణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఆవిష్కరణ

### మంత్రులను ఆహ్వానించిన గౌడ సంఘం నాయకులు

**జన్నారం ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఆవిష్కరణ సభ కు మంత్రులు శ్రీనివాస్ గౌడ్, ఇంద్రకరణ్ రెడ్డి లను ఆహ్వానించిన మోకుదెబ్బ నాయకులు, జన్నారం మండల కేంద్రంలోని



జిసిసి గోదాం ముందర గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) నాయకుల ఆధ్వర్యంలో నిర్మించిన సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఈ నెల 20 వ తేదీన ఆవిష్కరణ సభకు రాష్ట్ర ఆబ్కారీ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిలను వారి వారి కార్యాలయలలో బుధవారం గౌడ జనహక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగా కలసి వారిని ఆవిష్కరణ సభకు రావాలని ఆహ్వాన పత్రిక ను అందజేశారు. అదేవిధంగా ఎంఎల్ సి విఠల్, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, జాతీ య సెక్రటరీ జనరల్ రాగుల సిద్ధి రాములు గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దర్గా చిన్న గౌడ్ పాహి ల్వాన్, జాతీయ కోశాధికారి ఏ వి. బాలేశం గౌడ్ లను కలసి పాపన్న గౌడ్ విగ్రహం ఆవిష్కరణ సభ కు రావాలని ఆహ్వాన పత్రికలు అందజేసి సభకు రావాలని కోరారు. ఆహ్వాన పత్రికలు అందజేసిన వారిలో మోకుదెబ్బరాష్ట్ర గౌరవ సలహా దారులు గాజుల లింగాగౌడ్,జిల్లా అధ్యక్షులు బాలసాని శ్రీనివాస్ గౌడ్,జిల్లా నాయకులు ఒళ్ళాల నర్సాగౌడ్, ఎరుకల రమేష్ గౌడ్, పొడేటి శ్రీనివాస్ గౌడ్ ఎనుగంటి కిరణ్ గౌడ్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక చేయూత

**రాయికల్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** రాయికల్ పట్టణంలో నిరుపేద ఆదివాసి కుటుంబానికి చెందిన ఆత్రం జ్యోతి వివాహానికి శ్రీ రక్షా సేవ సమితి సభ్యులు



వివాహ ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ సందర్భంగా అధ్యక్షుడు కొత్తపెల్లి గంగాధర్ ఆర్గనేజర్ సామల సతీష్ మాట్లాడుతూ.... చింతకుంట సాయికుమార్ ద్వారా నిరుపేద యువతి వివాహా సమాచారం తెలువగానే, మానవత్వంతో స్పందించి ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు. ఇలాంటి నిరుపేదలకు సహాయం చేస్తే మానవసేవే మాధవసేవ అనే నానుడిని నిజం చేసిన వాళ్ళం అవుతాం అని నిత్యం సేవా కార్యక్రమాలు చేస్తున్న సేవ సమితి సభ్యులను ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు కురిసేంగ వేణు, పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొత్తపల్లి గంగాధర్, ఆర్గ నైజర్ సామల సతీష్, కోశాధికారి మోర నరేష్, ఉపాధ్య క్షుడు కొడిమ్యాల రామక్రిష్ణ, కార్యదర్శులు కట్టెకోల రామనందం, సభ్యులు భైరి సుఖేష్, ఉడుత రాంసురేష్, బండి ప్రవీణ్, సిద్ధంశెట్టి శశికుమార్, దాసరి హరిప్రసాద్, పెండెల గణేష్, బీమానాతి రమేష్, సామల్ల నరేష్, గూడూరి రాము, కుందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం

**కథలాపూర్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** తాండ్రి యాలలో శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు



సీతారాం వైవేదిక నిర్వహణలో మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవ మూర్తులకు.. తలంబ్రాలను సమర్పించి శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి సమేత స్వామి వార్ల కల్యాణాన్ని కన్నుల పండువగా జరిపించారు. పరిసర ప్రాంతాల నుంచి అధికంగా భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణమంతా అన్నమయ్య కీర్తనలు, గోవింద నామస్మరణలతో మార్మోగింది. కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రమేష్ బాబు, జెడ్పీ దావ వసంత లు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఉచిత ప్రసాదాలు, అన్న సమారాధనను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగం భూమయ్య, ఎ.ఎం.సి చెర్మెన్ నాగేశ్వరరావు, ఎంపిపి రేవతి గణేశ్ లు ఆలయ కమిటీ చైర్మన్ సర్పంచ్ గడీల గంగ ప్రసాద్, కమిటీ సభ్యులు, ఎంపిటిసి కిరణ్ రావు, గ్రామ విడీసి సభ్యులు జక్కని గణేశ్, దేశవేని గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బాల్క సంజీవ్, కారోబార్ సాగర్, టీఆరెఎస్ నాయకులు రాజేష్,తదితరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగుల మెగా జాబ్ మేళాకు స్పందన

### 16 కంపెనీలతో ఇంటర్వ్యూలు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** సమర్థనం ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం బన్సీలాల్ పేట లోని ముదిరాజ్ భవన్ ఆడిటోరియంలో దివ్యాంగుల మెగా జాబ్ మేళాను నిర్వహించారు. డిసబ్లేడ్ మంత్రిత్వ శాఖ , బార్క్లే సంస్థల సహాకారంతో నిర్వహించిన మెగా జాబ్ మేళా లో రాష్ట్రంలోని వివిద ప్రాంతాల నుంచి వచ్చిన వందలాది మంది దివ్యాంగులు పాల్గొన్నారు. పలు రంగాలకు చెందిన 16 కంపెనీల ప్రతినిధులు ఈ సందర్భంగా దివ్యాంగులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ప్రాథమికంగా ఎంపిక చేశారు. దివ్యాంగులు ఇతరులపై ఆధారపడ కుండా తమ కాళ్ళపై తాము నిలబడేందుకు వారికి జీవనోపాధి కల్పించడానికి ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, కార్పొరేట్ కంపెనీలు అభినందనీయులని పలువురు వక్తలు తమ ప్రసంగంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసబ్లేడ్ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ.రాజేందర్, సిటీ ఎల్పీజీ డీలర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ డి. అశోక్ కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్, అంధుల జాతీయ సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ వీసీ వీరరాఘవన్, ట్రస్ట్ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర, ప్రతినిధులు కరుణాకరన్, శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.






కెసిఆర్ జన్మదినం సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెల్లు శ్రీనివాస యాదవ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన కెసిఆర్ సేవాదళం మరియు టిఆర్ఎస్ యూత్ నియోజకవర్గ ఇంచార్జ్ తౌగరు శివ కృష్ణ తదితరులు

## పరామర్శ

**మల్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** మల్యాల మండల కేంద్రానికి చెందిన కలకంఠి మధు, బత్తిని సంజీవ్ గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి



కుటుంబాన్ని బుధవారం చొప్పదండి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మేడిపల్లి సత్యం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, కొడిమ్యాల మండల అధ్యక్షులు చిలివేరి నారాయణ, ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ శనగరపు తిరుపతి, కొడిమ్యాల ఉపసర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## సీఎం పుట్టిన రోజున మెగా రక్తదాన శిబిరం

**హుస్నాబాద్ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** తెలంగాణా సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా మూడో రోజూ కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నియోజక వర్గ



శాసన సభ్యులు ఎమ్మెల్యే వొడితేల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం హుస్నాబాద్ లో మెగా రక్తదాన శిబిరం (బ్లేడ్ క్యాంప్) నిర్వహించారు. ఈ కార్య క్రమాన్ని హుస్నాబాద్ నియోజక వర్గ శాసన సభ్యులు సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జడ్పీ చైర్మన్ డా. సుధీర్ కుమార్, జడ్పీటీసీ వంగ రవి, తెరాస భీమదేవరపల్లి మండల అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఖాజా శరీఫోద్దీన్, నవాబ్ పాషా, టీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు ఎర్రోజు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన జేఎస్ఆర్

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలో మాజీ సర్పంచ్ ఏనుగు ఏనుగు జనార్దన్ రెడ్డి సతీమణి పూలమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న వృక్ష ప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు మాధవరెడ్డి, శ్రీనివాస్



రెడ్డిలను పరామర్శించారు. అనంతరం వారి మృతికి గల కారణాలు తెలుసుకొని, వారి ఆత్మకి శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు ఈశ్వర్ రెడ్డి, ముత్యంరెడ్డి, సురేందర్ రెడ్డి, ఊరడి జయపాల్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, సతీష్, ప్రభాస్, రాంరెడ్డి, విజయ్ ప్రసాద్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వికాస్, మధుకర్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## 2 సం.ల పదవీ కాలం పూర్తి చేసుకున్న సింగిల్ విండో చైర్మన్లు

**ధర్మపురి ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** నియోజకవర్గం సింగిల్ విండో చైర్మన్లు గా బాధ్యతలు చేపట్టి నేటికి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని 3వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి కొప్పుల



ఈశ్వర్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించడం జరిగినది. మంత్రి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు ఓరుగంటి రమణారావు, ముత్యాల బలరాంరెడ్డి, సుంకిసాని డాక్టర్ సుమన్ రావు, సౌళ్ల నరేష్, గూడ రాంరెడ్డి, మంత్రి వేణు, భాస్కర్ రెడ్డి మాధవరావు పాల్గొన్నారు.



జగిత్యాల అర్బన్ మండల అంబారీపెట్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. వెంట ఉన్న సర్పంచ్ గంగాధర్, ఉప సర్పంచ్ నారాయణ చైర్మెన్ భరతపు నాగరాజు, నాయకులు, గ్రామస్తులు తదితరులు




తరిగొప్పుల మండల కేంద్రంలోని పోతారం గ్రామ శివారులో ఎస్ ఐ నరేష్ వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుబడిన పిడిఎస్ బియ్యం 9 క్వింటాల్ 40 కేజీలు (13 ఫాస్ట్ బ్యాగ్స్). పట్టుబడిన భక్య చందర్. బండి నెంబర్ టిఎస్ 05యూసి1623లో నర్మెట నుండి సిద్దిపేట తీసుకెళ్తున్నట్లు చెప్పారు



కరీంనగర్ జిల్లా బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా శంకరపట్నం మండలం, కేశవపట్నం గ్రామానికి చెందిన బొంగోని శ్రావణ్ కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య

## శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**జగిత్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో 46వ బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం 4వ రోజు స్థాపిత దేవతల పూజ, మూలమంత్ర హావనం, కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ఆవరణలో వేద



పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేద సందస్సు, ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం, ఉత్సవ కమిటీ సభ్యులు, దేవాలయం ప్రధాన అర్చకులతో పాటు తిగుళ్ల విషు శర్మ, ఆలయ ప్రధానఅర్చకులు మేడిపల్లి శ్రీనివాస్, రుద్రంగి గోపాలకృష్ణ, ఆంజనేయులు, భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ వికలాంగుల వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ

**జనగామ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** తెలంగాణ వికలాంగుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మేకల సమ్మయ్య, తెలంగాణ వికలాంగుల వేదిక మహిళా అధ్యక్షురాలు బొట్ల



సుమతి సంయుక్త ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, జనగామ మహిళా శిశు సంక్షేమ శాఖ జయంతి, ఎంపీపీ మేకల కళింగ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కుల సంస్థ జిల్లా స్థాయి సమావేశం

కామారెడ్డి ఫిబ్రవరి 16 (ప్రజామంటలు): వినియోగదారు హక్కుల సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ నీల నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం ఈ నెల 17 (గురువారం) రోజున కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ & బి గెస్ట్ హౌస్ లో ఉదయం 11 గం. లకు సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నూతన జిల్లా కమిటీ ఎన్నిక గూర్చి చర్చ, జిల్లాలో అవగాహన తరగతుల నిర్వహణ, వినియోగదారుల హక్కుల గురించి, బాధ్యతలు గూర్చి అవగాహన ప్రోగ్రామ్ లపై చర్చ, భవిష్యత్ కార్యక్రమాల రూపకల్పన లాంటి అనేక విషయాలపై చర్చించి తగు నిర్ణయాలు తీసుకొవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ఈ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జిల్లా ఇంచార్జ్ ఐన డా. ఉప్పునూతుల నాగరాజ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. కావున జిల్లాలోని సంస్థ సభ్యులు మరియు అవగాహన కొరకు ఔత్సాహికులు పెద్ద ఎత్తున రావాల్సిందిగా రావాలని నీల నాగరాజు పిలుపునిచ్చారు.

# శ్రీ సద్గురు సంత్ రవిదాస్ జయంతి

**జగిత్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ 36 వ వార్డులోని మోచి సంఘం భవనంలో శ్రీ సద్గురు సంత్ రవిదాస్ జయంతి కార్యక్రమంలో చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల చైర్పర్సన్ డా. బోగ శ్రావణి ప్రవీణ్.

ఈ కార్యక్రమంలో నాయకులు అడువాల లక్ష్మణ్, వల్లెపు మొగిలి, మోచి సంఘం జిల్లా అధ్యక్షులు ఆనందం, మోచి సంఘం అధ్యక్షుడు రాచర్ల మోహన్, ఉపద్యక్షులు రాచర్ల చంద్రమౌళి, ప్రదాన కార్యదర్శి గంగాధర్, మోచి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**జగిత్యాల జిల్లా పట్టణ బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో.....**
స్థానిక తహసీల్ చౌరస్తాలో సంత్ రవి దాస్ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా పట్టణ బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు



లర్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీజేపీ దళిత మోర్చా అధ్యక్షుడు ఏలాగుర్తి లక్ష్మీ నారాయణ పట్టణ అధ్యక్షుడు నక్క జీవన్ వెలుగు గంగాధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సుద్దాల విజయ్, ఉపాధ్యక్షులు బొల్లారపు కళ్యాణ్ బాబు, చందొలి



హరికిరణ్, బాపురపు చంద్రశేఖర్, సంపాంగి సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**జగిత్యాల ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** జగిత్యాల మండలం అంబర్ పేట గ్రామం లోని కొండపై వేంచేసి ఉన్న కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకలు శ్రీదేవి భూదేవి సమేతంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకుముందు ఉత్సవ మూర్తులను గ్రామం నుండి కళ్యాణ వేదిక వరకు మంగళ వాయిద్యాలతో, శోభాయాత్ర గా తీసుకుని వచ్చి ప్రత్యేక వేదికపై నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. విచ్చేసిన భక్తులకు కళ్యాణ అక్షిత లతోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇదిలా ఉండగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ శ్రావణి ప్రవీణ్ స్వామి వారి మూల మూర్తులను దర్శించుకున్నారు.


## బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై కేసు నమోదు చేయాలి

**జనగామ ఫిబ్రవరి 16 (ప్రజామంటలు):** గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ ఉత్తరప్రదేశ్ ఎలక్షన్ లో యోగి ఆదిత్యనాథ్ కు వ్యతిరేకంగా ఓటు వేస్తే ప్రజలను



జెసిబితో, బుల్డోజర్ తో తొక్కిస్తానని ఓటర్లను బెదిరించాడు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అవాజ్ జిల్లా నాయకులు అజారుద్దీన్, ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు ధర్మభిక్షం అన్నారు. ఈమేరకు బుధవారం జనగామ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. రాజా సింగ్ గతంలోనే అనేక సార్లు వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేసి సమాజంలో మత ఘర్షణలకు ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. ఐపిసి 506 ప్రకారం కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. రాష్ట్ర డీజీపీ మహేందర్ రెడ్డి తక్షణమే స్పందించి సుమోటోగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే రాజా సింగ్ తక్షణమే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ ప్రజా ప్రతినిధులు దేశంలో ఎలక్షన్ ఉన్నప్పుడల్లా హిందూ, ముస్లింల మధ్య మత ఘర్షణలను పెట్టి దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర పన్నుతున్నారని, బీజేపీకి ఓట్లు వేస్తే ప్రభుత్వ రంగాలన్ని కూడా పూర్తిగా అమ్మేస్తారని అన్నారు.

## 25న వస్తోన్న 'భీమ్లా నాయక్'



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'భీమ్లా నాయక్'. ఈ సినిమాను ఒకేసారి తెలుగుతో పాటు హిందీలోనూ రిలీజ్ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. హీరో రానా, నిత్యా మీనన్ కూడా యాక్ట్ చేసిన ఈ చిత్రాన్ని ఈనెల 25న ప్రేక్షకుల మధ్యకు తీసుకురానున్నట్లు మూవీ టీమ్ వెల్లడించింది. ఈ మేరకు రిలీజ్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. సాగర్ కె.చంద్ర దర్శకత్వం వహిస్తున్న భీమ్లా నాయక్ కు.. ప్రముఖ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మాటలు, కథనం అందించారు. మాతృకతో పోల్చితే ఈ సినిమాలో పవన్ ఇమేజ్ కు అనుగుణంగా కొన్ని కీలక మార్పులు చేసినట్లు తెలుస్తోంది. దాదాపు షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం.. తాజాగా పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేసుకుని ఫస్ట్ కాపీ రెడీ అయింది. త్వరలోనే ఈ మూవీని సెన్సార్‌కు పంపనున్నారు. భీమ్లా నాయక్ ను తెలుగుతో పాటు హిందీలోనూ ఒకేతేదీన విడుదల చేస్తున్నారు.

## 18న సూర్య చిత్రం టీజర్ విడుదల



కోలీవుడ్ స్టార్ నటుడు సూర్య తాజా చిత్రం 'ఎతర్క్కుం తునింధవన్'తో మళ్లీ ప్రేక్షకులను అలరించబోతున్నాడు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో నటుడు సూర్యకు ప్రేమగా ప్రియాంక అరుల్ మోహన్ నటిస్తోంది. ఇమ్మాన్ సంగీతం అందించిన ఈ సినిమా తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో కూడా విడుదల కానున్నది. ప్రపంచవ్యాప్తంగా మార్చి 10న ఈ చిత్రం రిలీజ్‌కు రెడీగా ఉంది. ఈ చిత్రానికి పాండిరాజ్ దర్శకత్వం వహించారు. 'ఈటీ' పేరుతో ప్రేక్షకులను అలరించనున్న ఈ సినిమా టీజర్ కు ముహూర్తం ఖరారు చేశారు మేకర్స్. 'ఈటీ' మూవీ టీజర్‌ను ఫిబ్రవరి 18న సాయంత్రం 6 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఒక అద్భుతమైన టీజర్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. కరోనా సమయంలో ఓటిటి ద్వారా వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న సూర్య ఈసారి మాత్రం థియేటర్లలోకి పాన్ ఇండియా లెవెల్లో ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది. ఆకాశం నీ హద్దురా, జై భీమ్ వంటి బ్లాక్ బస్టర్ హిట్స్ తరువాత సూర్య నుంచి వస్తున్న సినిమా కావడంతో 'ఎతర్క్కుం తునింధవన్'పై అంచనాలు భారీగా ఉన్నాయి.

## అన్నపూర్ణలో సర్కారు వారి పాట



సూపర్ స్టార్ మహేశ్ బాబు ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్‌లో 'సర్కారు వారి పాట' షూటింగ్‌లో పాల్గొంటున్నట్టు తెలుస్తోంది. దర్శకుడు పరశు రామ్.. మహేశ్, ఫైర్స్ మీద ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నారని సమాచారం. ఇటీవలే ఈ చిత్రానికి సంబంధించిన పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఇప్పుడు భారీ ఫైట్‌ను పూర్తి చేస్తున్నారు. ఈ సినిమాలో మహేశ్ సరసన కీర్తి సురేశ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇక ఇటీవల 'సర్కారు వారి పాట' సినిమా నుంచి విడుదలైన ఫస్ట్ సింగిల్ 'కళావతి' పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. మొదటి 24 గంటల్లోనే 8 లక్షలకు పైగా లైక్స్ వచ్చాయి. ఈ క్రమంలోనే తాజాగా మిలియన్ మార్క్‌ను క్రాస్ చేసింది. కాగా, మే 12న భారీ స్థాయిలో 'సర్కారు వారి పాట' విడుదల కానుంది. థమన్ దీనికి సంగీతం అందిస్తున్నారు. జీఎంబీ ఎంటర్‌టైన్మెంట్స్, 14 రీల్స్ ప్లస్, మైత్రీ మూవీ మేకర్స్ కలిసి నిర్మిస్తున్నాయి.



## గని చిత్రం సెన్సార్ పూర్తి

మెగా హీరో వరుణ్ తేజ్ నటించిన లేటెస్ట్ మూవీ 'గని' చిత్రానికి సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్‌ను జారీ చేసింది. తాజాగా ఈ సినిమాకు సెన్సార్ పూర్తవగా రెండున్నర గంటల రన్ టైమ్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఫిబ్రవరి 25న విడుదల చేయబోతు న్నట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించి, విడుదల తేదీతో ఉన్న పోస్టర్‌ను వదిలారు. కిరణ్ కొర్రపాటి దర్శకత్వంలో నిర్మించిన ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ సాయీ మంజ్రేకర్ ఇందులో వరుణ్ సరసన హీరోయిన్‌గా నటించింది. గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు బాబి, సిద్దు ముద్ద కలిసి నిర్మించారు. ఇక అయితే, అనూహ్యంగా.. వాయిదా పడుతుందనుకున్న పవన్ కళ్యాణ్ – రానాల 'భీమ్లా నాయక్' ప్రకటించిన ఫిబ్రవరి 25వ తేదీకే వస్తున్నట్టు నిర్మాత అఫీషియల్‌గా కన్ఫర్మేషన్ ఇచ్చారు. దాంతో ఇప్పుడు 'గని' మరోసారి వాయిదా పడే అవకాశాలున్నట్టు టాక్ మొదలైంది. ఒకవేళ రెండు సినిమాలు వాయిదా పడకపోతే మాత్రం బాక్సాఫీస్ వద్ద క్లాష్ తప్పదు.

## ఆదిపురుష్‌ను అడ్డుకున్న లాల్‌సింగ్ చద్దా



బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్, టాలీవుడ్ యంగ్ హీరో అక్కినేని నాగ చైతన్య కలిసి నటించిన 'లాల్ సింగ్ చద్దా' కోసం పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'ఆదిపురుష్' చిత్రాన్ని వాయిదా వేశారు. ఈ విషయాన్ని తాజాగా ఆమిర్ ఖాన్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. 'లాల్ సింగ్ చద్దా' సినిమాను ముందు ఏప్రిల్ 14న విడుదల చేయబోతున్నట్టు ప్రకటించారు. కానీ, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తి కాకపోవడంతో ఈ చిత్రాన్ని ఆగస్ట్ 11న విడుదల చేయబోతున్నట్టు ప్రకటించారు. అయితే, అదే రోజు రిలీజ్ కావాల్సిన ప్రభాస్ 'ఆదిపురుష్' సినిమాను వాయిదా వేస్తున్న దర్శక – నిర్మాతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అమీర్‌ఖాన్ తెలిపారు. దీంతో ప్రభాస్ 'ఆదిపురుష్' సినిమాకి సంబంధించిన కొత్త రిలీజ్ డేట్‌ను త్వరలోనే ప్రకటించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. బాలీవుడ్ దర్శకుడు ఓం రౌత్ రూపొందిస్తున్న ఇందులో ప్రభాస్ రాముడుగా, కృతి సనన్ సీతగా కనిపించ బోతున్నారు. సైఫ్ అలీఖాన్ రావణ్ పాత్రలో సన్నీ సింగ్ లక్ష్మణుడుగా నటిస్తున్నారు. ఇక ఇది ప్రభాస్ మొదటి స్ట్రెయిట్ హిందీ సినిమా కావడం విశేషం.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com